Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
28-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 128

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# టీడీపీ, జనసేన మధ్య పెరుగుతున్న దూరం..!



## అధినేతలు ఉప్పు-నిప్పుగా ఉంటున్నారా..?

## పవన్ ఆ మాటకు కట్టుబడి ఉంటున్నారా..?

- టీడీపీ, జనసేన మధ్య గ్యాప్ పెరుగుతోందన్న చర్చ
- పిఠాపురంలో టీడీపీ-జనసేన మధ్య అగ్గి రాజుకుంది
- పిఠాపురంలో టీడీపీ వర్సెస్ జనసేన అన్నట్టు ఉంది
- తిరుపతిలోనూ టీడీపీ-జనసేన మధ్య దూరం ఉంది

మిగతా 2లో

“ టీడీపీ, జనసేన మధ్య గొడవలు మొదలయ్యాయా..? రెండు పార్టీల అధినేతలు ఉప్పు-నిప్పుగా ఉంటున్నారా..? అంటే అవుననే అంటున్నారు కొందరు. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పవన్ కళ్యాణ్ కనిపించకపోవడానికి కూడా అదే కారణమన్న చర్చ జరుగుతోంది. నాగబాబు వ్యాఖ్యలతో పిఠాపురంలో కూడా టీడీపీ వర్సెస్ జనసేన అన్నట్టు రాజకీయం నడుస్తోందని సమాచారం.

క్రైమ్ మిర్రర్, అమరావతి బ్యూరో

# సెంట్రల్ వర్సిటీ భూముల వేలం ఆపండి

### సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ



మిగతా 2లో

# అక్రమ వలసదారుకలు ఇదేమీ ధర్మసత్రం కాదు

- చట్టబద్ధంగా వచ్చే వారికి స్వాగతం పలుకుతాం
- దేశాభివృద్ధికి సహకరించే వారికి మద్దతు ఉంటుంది
- ఇమ్మిగ్రేషన్ బిల్లుపై చర్చలో హోంమంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** అక్రమంగా దేశంలోకి ప్రవేశించే వారికి చోటు లేదని, ఇదేమీ ధర్మసత్రం కాదని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కఠినంగా హెచ్చరించారు. విద్యా, వ్యాపార పరంగా భారత్‌లోకి విదేశీయులను ఆహ్వానిస్తామని అన్నారు.

# వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు

## కక్షసాధింపు చర్యలు తీసుకుంటే జైల్లో ఉండేవారు



- నాపై కక్షతో బిడ్డ పెళ్లికి బెయిల్‌పై వచ్చేలా జైల్లో పెట్టారు
- తెలంగాణను అప్పులకుప్ప చేసి అప్పగించారు
- అప్పలకు వడ్డీలు కట్టడానికే సరిపోతోంది
- కాళేశ్వరం పేరుతో డబ్బులు వృధా చేశారు
- కెటిఆర్ కక్షసాధింపు వ్యాఖ్యలపై సిఎం రేవంత్ ఆగ్రహం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వాడి వేడిగా చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా మునుపెన్నడూ లేని స్థాయిలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల తూటాలు పేలాయి. సీఎం రేవంత్ రెడ్డి.. కేటీఆర్ మధ్య పరస్పర విమర్శలు చోటుచేసుకున్నాయి. తొలుత మాట్లాడిన కేటీఆర్..

- మిగతా 2వ పేజీలో

# ఆయువు ఉంటే బతుకుతా..!



- బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులపై సల్మాన్ ఖాన్ రియాక్షన్
- కండల వీరుడిని చంపేందుకు బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది.
- సల్మాన్ ఖాన్ నటించిన తాజా చిత్రం సికిందర్.
- ఈ సినిమా ప్రమోషన్‌లో సల్మాన్ ఖాన్
- బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులపై ప్రశ్నించారు.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులపై.. బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ రియాక్షన్ చర్చనీయాంశమైంది. ఆయన కాస్త వైరాగ్యంగా మాట్లాడారంటూ విశ్లేషకులు అంటున్నారు. ఇంతకీ సల్మాన్ ఖాన్ ఏమన్నారు... ? అసలు ఏం జరిగింది..? బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్‌కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి థ్రెట్ ఉంది. ఎంతో కాలంగా సల్మాన్ ఖాన్‌ను చంపేందుకు బిష్ణోయ్ గ్యాంగ్ ప్రయత్నిస్తోంది.



ఆయన ఇంటిపై ఇటీవల కాల్పులు కూడా జరిగాయి. బైక్‌పై వచ్చిన యువకులు ఫైరింగ్ చేసి వెళ్లిపోయారు. ఆ కాల్పులకు పాల్పడింది తన గ్యాంగే అని... బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది. ఆ సంఘటన తర్వాత.. సల్మాన్ ఖాన్‌కు భద్రత పెంచింది మహారాష్ట్ర ప్రభుత్వం.

# వందశాతం రుణమాఫీ నిరూపిస్తారా?



- మహిళలకు తులం బంగారం హామీ ఏమయ్యింది
- దొడ్డువడ్లకు 500 బోనస్ ఎక్కడ పోయింది
- బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి పెట్టింది
- ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో కెటిఆర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా

2లో



# 2027 నాటికి పోలవరం పూర్తి

**నిర్వాసితులను పూర్తిగా ఆదుకుంటాం**

- ఎవరికీ అన్యాయం జరగకుండా చర్యలు
- కూటమి అధికారంలోకి వచ్చార 829 కోట్లు జమ
- పోలవరం నిర్వసితులతో సిఎం చంద్రబాబు
- పనులు సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు హెచ్చరిక

### వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా

# దేవాదుల పూర్తి

### దేవన్న పేట పంప్‌హౌజ్ ప్రారంభించిన మంత్రులు

2లో



**వరంగల్,(క్రైమ్ మిర్రర్):** వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా దేవాదుల ప్రాజెక్టు పనులన్నీ పూర్తి చేస్తామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేవాదుల ప్రాజెక్టులో భాగంగా దేవన్నపేట వద్ద నిర్మించిన పంప్ హౌజ్‌ను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి స్విచ్ ఆన్ చేసి గురువారం ప్రారంభించారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద గోదావరి జలాలకు మంత్రులు ఇద్దరు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్ ప్రజలకు మాటిస్తున్నాం..



# ఆయువు ఉంటే బతుకుతా..!

(మొదటి పేజీ తరువాయి)

సల్మాన్ ఖాన్ నటించిన తాజా చిత్రం సికిందర్. ఈ సినిమా ప్రమోషన్‌లో సల్మాన్ ఖాన్‌ను.. బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులపై ప్రశ్నించారు. ఆ సమయంలో ఆయన ఇచ్చిన సమాధానం చర్చకు దారితీసింది. రాసిపెట్టినంతకాలం బతుకుతానని... సల్మాన్ ఖాన్ చెప్పారు. తన జీవితం దేవుడి చేతుల్లో ఉందని, ఆయన ఎంతకాలం జీవించాలని రాసుంటే అంతకాలం ఉంటానని చెప్పారు. అంతేకాదు.. ఎవరు ఎంతకాలం బతకాలన్నది దేవుడు ముందే రాసిపెట్టి ఉంటాడని చెప్పారు సల్మాన్ ఖాన్. ఆయన నోట.. ఈ మాటలు విన్నవారు.. కాస్త వైరాగ్యం కనిపించిందని చర్చించుకుంటున్నారు. కృష్ణ జింకలను వేటాడిన ఘటనకు సంబంధించి.. సల్మాన్ ఖాన్ హత్యకు ప్లాన్ చేస్తోంది బిష్ణోయ్ గ్యాంగ్. ఆయన బహిరంగ క్షమాపణ చెప్తేనే వదిలేస్తామని అంటోంది. లేదంటే... తమ చేతుల్లో సల్మాన్ ఖాన్ మరణం తప్పదని ఇప్పటికే పలు మార్లు హెచ్చరించింది బిష్ణోయ్ గ్యాంగ్. ఇప్పటికే.. ఆ గ్యాంగ్ నుంచి సల్మాన్ ఖాన్‌కు ముప్పు పొంచిఉంది. దీంతో... సల్మాన్ ఖాన్ చుట్టూ ఎప్పుడూ సెక్యూరిటీ ఉంటుంది. సినిమా షూటింగ్‌లు కూడా భద్రతా సిబ్బంది మధ్య జరుగుతాయి.

# అక్రమ వలసదారుకలు ఇదేమీ ధర్మసత్రం కాదు

(మొదటి పేజీ తరువాయి)



కానీ, దురుద్దేశంతో దేశంలోకి ప్రవేశించే వారి పట్ల కఠిన వైఖరితో ఉంటామని హెచ్చరించారు. దేశాభివృద్ధికి సహకరించే వారికి మేము ఎల్లప్పుడు సహకరిస్తాం. కానీ, దురాలోచనతో దేశంలోకి ప్రవేశించి.. హాని కలిగించాలనుకునే వారి పట్ల మోదీ సర్కారు కఠిన వైఖరి అవలంబిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని దేశంలో అడుగు పెట్టనివ్వం. అలాంటి వారికి మా దేశం ధర్మశాల కాదని గుర్తు పెట్టుకోవాలని అమిత్ షా హెచ్చరించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఇమ్మిగ్రేషన్ బిల్లును లోక్‌సభ గురువారం ఆమోదించింది. చొరబాటు, అక్రమ వలసలను ఆపడం లక్ష్యంగా తీసుకువచ్చిన ఈ బిల్లు పేరు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ బిల్లు 2025. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిస్తామని హోంమంత్రి లోక్‌సభలో వెల్లడించారు. విద్య, వ్యాపారం, పరిశోధన కోసం దేశానికి వచ్చే వారిని మేము స్వాగతిస్తాము. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది ప్రధాని మోడీ లక్ష్యం. అందుకే చాలా పాత చట్టాలను రద్దు చేశామన్నారు. వలస అనేది ఒక ప్రత్యేక సమస్య కాదు. దేశంలోని అనేక సమస్యలు దీనితో ముడిపడి ఉన్నాయి. జాతీయ భద్రత దృష్ట్యా, దేశ సరిహద్దులోకి ఎవరు ప్రవేశిస్తారో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దేశ భద్రతకు హాని కలిగించే వారిపై తీవ్రంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ బిల్లు దేశ భద్రతను బలోపేతం చేస్తుందని, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు సహాయపడుతుందని కేంద్ర హోం మంత్రి అన్నారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చిన తర్వాత, వలసలు, విదేశీ పౌరులకు సంబంధించిన నాలుగు పాత చట్టాలు కూడా రద్దు చేయబడతాయి. దీంతో అక్రమ చొరబాటు- దారులకు అడ్డుకట్టపడుతుంది. ఇమ్మిగ్రేషన్ అండ్ విదేశీ బిల్లు 2025 చట్టంగా మారిన తర్వాత ప్రభుత్వం 4 చట్టాలను రద్దు చేస్తుంది. వీటిలో విదేశీయుల చట్టం 1946, పాస్‌పోర్ట్ చట్టం 1920, విదేశీయుల నమోదు చట్టం 1939, వలస చట్టం 2000 ఉన్నాయి. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు 2025 ప్రకారం.. ఎవరైనా నకిలీ పాస్‌పోర్ట్ లేదా వీసా ఉపయోగించి భారత్ లోకి ప్రవేశిస్తే లేదా దేశంలో ఉంటున్నట్లు- తేలితే ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 10 లక్షల వరకు జరిమానా విధించనున్నారు. ఈ బిల్లు భారత్ సందర్శించే ప్రతి విదేశీయుడి గురించిన మొత్తం సమాచారాన్ని స్వీకరిస్తుందని షా తెలిపారు. అక్రమంగా మయన్మార్ నుంచి దేశంలోకి వచ్చే రోహింగ్యాలు, బంగ్లా దేశీయుల సంఖ్య పెరిగిపోయిందని.. వ్యక్తిగత ప్రయోజనాలతో లోనికి రానిస్తే అది భారత్‌కు సురక్షితం కాదని హితవు పలికారు. ఇమ్మిగ్రేషన్ బిల్లు దేశ భద్రతను పటిష్టం చేయడంతో పాటు- 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దుకునేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లోని అధికార పార్టీ టీ-ఎంసీపై అమిత్ షా తీవ్ర ఆరోపణలు చేశారు. సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం అక్రమ చొరబాట్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చొరబాట్లను నివారించేందుకు కంచె ఏర్పాటు కోసం ఆ ప్రభుత్వం భూమిని కేటాయించలేకపోయింది. వారు చొరబాటుదారులపై దయ చూపుతున్నారు. అందుకే 450 కిలోమీటర్ల సరిహద్దులో కంచె వేసే పనులు పూర్తి కాలేదు. అక్రమ వలసదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ కార్డులు అందించి వివిధ ప్రాంతాల్లో వారికి సౌకర్యాలు కల్పిస్తోంది. దక్షిణ 24 పరగణాలలో అధిక సంఖ్యలో ఆధార్ కార్డులను గుర్తించాం. కానీ ప్రజలు చింతించాల్సిన అవసరం లేదు. వచ్చే ఏడాది బెంగాల్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటుకాబోతుందని, అప్పుడు వారి భరతం పడతామని అన్నారు.

## సెట్రల్ వర్సిటీ భూముల వేలం ఆపండి

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): జిహెచ్‌ఎంసి పరిధిలో ప్రభుత్వ భూముల వేలం పక్రియను వెంటనే ఆపాలని సిఎం రేవంత్ రెడ్డిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం వేయవద్దని సూచించారు. వనరుల పేరిట పర్యావరణాన్ని నాశనం చేయడం మంచిది కాదని హితువు పలికారు. హెచ్‌సియులో 400 ఎకరాల భూమిని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. జీవ వైవిధ్యంతో కూడిన ప్రాంతాన్ని కాంక్రీట్ జంగిల్‌లా మార్చవద్దని కిషన్ రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

# టీడీపీ, జనసేన మధ్య పెరుగుతున్న దూరం..!

(మొదటి పేజీ తరువాయి)



కూటమి పార్టీలతో ఎన్ని విభేదాలు ఉన్నా.. రాష్ట్ర ప్రజల కోసం కలిసే ఉంటామని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చెప్పారు. మరి ఆ మాటకు కట్టుబడి ఉంటున్నారా..? మాట ఇచ్చినంత తేలిక కాదు నిలబెట్టుకోవడం. రాజకీయాల్లో అయితే అది మరీ కష్టం. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ విషయంలోనూ అదే జరుగుతున్నట్టు... తాజా పరిణామాలు చెప్తున్నాయి. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పవన్ కళ్యాణ్ కనిపించలేదు. గతంలో జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబుతోపాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా పాల్గొన్నారు. అంతేకాదు.. కలెక్టర్లకు సలహాలు, సూచనలు కూడా ఇచ్చారు. మరి.. ఇప్పుడు ఏమైంది. ఇటీవల జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు ఎందుకు హాజరుకాలేదు..? అన్న ప్రశ్న నుంచి... టీడీపీ, జనసేన మధ్య గ్యాప్ పెరుగుతోందన్న చర్చ మొదలైంది. కలెక్టర్ల కాన్ఫరెన్స్ విషమయే కాదు... పిఠాపురంలో కూడా టీడీపీ-జనసేన మధ్య అగ్గి రాజుకుంది. జనసేన ఆవిర్భావ సభలో నాగబాబు, పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలతో... పిఠాపురం టీడీపీ శ్రేణులు రగిలిపోతున్నారు. పైగా.. పిఠాపురంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు కూడా టీడీపీ సీనియర్ నేత వర్మను పిలవడంలేదు. దీంతో.. పరిస్థితి మరింత ఆగ్రహిస్తోంది స్థానిక టీడీపీ కేడర్. ఎలాగైనా.. జనసేనకు తమ సత్తా చాటాలని గట్టిగా డిసైడ్ అయ్యినట్టు సమాచారం. ఈ పరిస్థితిని సరిదిద్దడానికి టీడీపీ, జనసేన అధ్యక్షులు ప్రయత్నించకపోవడం కొసమెరుపు. దీంతో.. పిఠాపురంలో టీడీపీ వర్సెస్ జనసేన అన్నట్టు ఉంది. పిఠాపురం ఒక్కటే కాదు... తిరుపతిలోనూ టీడీపీ-జనసేన మధ్య దూరం ఉంది. ఇదిలా కొనసాగితే... ఈ దూరం మరింత పెరిగే అవకాశం ఉందని అంటున్నారు విశ్లేషకులు.

# వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌కు స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. కక్ష సాధింపులకు పాల్పడితే కేటీఆర్ కుటుంబం అంతా జైల్లోనే ఉండేదన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టాల్సిన అవసరం తమకు లేదని.. దేవుడు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు. కక్ష సాధింపుల ఆలోచన ప్రభుత్వానికి లేదు. కక్ష సాధింపులకు పాల్పడితే మీరంతా చంచల్‌గూడ జైల్లోనే.. చర్లపల్లి జైల్లోనే ఉండేవారు. సలహాలు ఇస్తారనుకుంటే.. ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు. అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు. కానీ, ఎంపీగా ఉన్న తనను చర్లపల్లి జైలుకు పంపారు. జైల్లో నిద్రలేని రాత్రులు గడిపాను. డిటెన్షన్ సెల్లో 16 రోజులు నన్ను నిర్బంధించారు. రాత్రిపూట లైట్లు- ఆపమని అడిగినా.. జైలు సిబ్బంది ఆపేవారు కాదు. ఎందుకని అడిగితే.. పై నుంచి ఆదేశాలు ఉన్నాయనేవారు. రాజకీయ కక్షసాధింపులు చేసింది మీరు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై వచ్చి వెళ్లా. కక్ష సాధింపు మీదా నాదా పైనుంచి దేవుడు అన్నీ చూస్తాడని వేచి చూశా. నేను ప్రమాణస్వీకారం చేసిన రోజే.. వాళ్లు ఆస్పత్రి పాలయ్యారు. నేను కక్ష సాధింపులకు పాల్పడితే మీ కుటుంబం అంతా జైలుపాలే. ఇప్పటివరకు మేం అక్రమ కేసులు పెట్టలేదు. కేటీఆర్, కేసీఆర్‌ను జైల్లో వేయాలని చాలా మంది మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్షపూరిత రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని రేవంత్ అన్నారు. భారాస మొదటి విడత ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు- రుణమాఫీ చేసింది. తొలి విడత రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారు. రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం రూ.11 వేల కోట్లు- మాఫీ చేశారు. నాలుగేళ్ల తర్వాత రుణమాఫీ చేసినందుకు వాటికి వడ్డీ రూ.8,500 కోట్లకు పైగా అయ్యింది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.26వేల కోట్లు- రుణమాఫీ చేశాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని రైతుబంధు కూడా వేయలేదు. భారాస ఎగవేసిన రైతుబంధు రూ. 7,625 కోట్లు మేం చెల్లించాం. వరి వేస్తే ఉరే అని మాజీ సీఎం స్వయంగా బెదిరించారు. మేం మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చాం అని రేవంత్ తెలిపారు. ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకున్న కేసీఆర్.. వాళ్ల బంధువుల భూములు మాత్రం తప్పించారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు దిగువన ఉన్న రైతులు అందోళన చేయలేదా? అని ప్రశ్నించారు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారన్నారు. ప్రాజెక్టు వద్ద ఎవరికి భూములు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ- వేద్దామా? కేసీఆర్ ఫామ్‌హౌజ్ చుట్టూ కాలువలు తీసినట్లు నిరూపిస్తాను. నేను భూసేకరణను వ్యతిరేకించలేదు.. పరిహారం చెల్లించాలని ధర్నాలు చేశాను. కమిషన్ల కోసం ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశారు. రూ.36వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి.. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం చేపట్టారు. కాళేశ్వరం అవినీతి విషయంలో త్వరలోనే వీళ్లు జైలుకు వెళ్తారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందని రేవంత్ అన్నారు. అసలు బీఆర్‌ఎస్‌కు ఉచిత కరెంట్‌తో ఏం సంబంధం.. రాష్ట్రంలో ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33వేల కోట్లు- ఖర్చు చేశాం. బీఆర్‌ఎస్ పదేళ్లలో చేయని పనులు.. మేం 10 నెలల్లో చేశాం. తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్ర అప్పు రూ.72వేల కోట్లు-. కార్పోరేషన్ అప్పులు కూడా కలిపితే రూ.90 వేల కోట్లు-. ఈ పదేళ్లలో అప్పులే రూ.3.50లక్షల కోట్లు దాటింది.

### వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా

# దేవాదుల పూర్తి

2026 డిసెంబర్ లోగా దేవాదుల ప్రాజెక్ట్ మొత్తం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రెండున్నర దశాబ్దాలుగా దేవాదుల ప్రాజెక్టు నిర్మాణంలో ఉంది. ఇందులో మూడవ ఫేస్ దేవన్నపేట పంప్ హౌజ్‌ను ఇవాళ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 600 క్యూసెక్కుల నీటిని ఈ మోటార్ ద్వారా ఎత్తిపోస్తున్నామని తెలిపారు. 15 రోజుల్లో మరొక మోటార్‌ను అందుబాటు-లోకి తీసుకొస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను తక్కువ ఖర్చుతో పూర్తిచేసి సాగు, తాగు నీరందిస్తామని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేకపోయినా ఇందిరమ్మ ప్రభుత్వం అందరి సంక్షేమ కోసం పని చేస్తోందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో స్టార్ట్ అయిన దేవాదుల పనులు ఇప్పుడు అదే ప్రభుత్వంలో పూర్తి అవుతున్నాయన్నారు. దేవాదుల ప్రాజెక్ట్‌లోని దేవన్నపేట మోటారును ప్రారంభించామని.. దీని ద్వారా 600 నుంచి 650 క్యూసెక్కుల నీళ్లు ధర్మసాగర్‌కు చేరుతాయని తెలిపారు. తెలంగాణను సస్యశ్యామలంగా మార్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఒక మోటార్ ఆన్ చేసి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

# వందశాతం రుణామఫీ నిరూపిస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

కేటీ-ఆర్ మాట్లాడారు. ఒకవేళ రుణమాఫీ 100 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ అసెంబ్లీలో సవాల్ విసిరారు. రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్పలేదా..? మహిళలకు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు కూడా క్వింటాకు రూ.500 వంద బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు.. కానీ ఎన్నికల తర్వాత మాట మార్చి కేవలం సన్న వడ్లకే ఇస్తామని కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఉప్పు - నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని గౌరవించానని, అది నా సంస్కారం అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్కటి చెప్పదలచుకున్నా.. మీరు నేను చెన్నై మీటింగ్‌కు వెళ్లాం. అక్కడ మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. నేను మీ పార్టీ వ్యక్తిని కాదు.. ఇక్కడ ఉప్పు నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ నేను మిమ్మల్ని గౌరవించి.. మా సీఎం చెప్పిన మాట కరెక్ట్ అని 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సంస్కారం ఉంది. ఎందుకంటే నీవు మా ముఖ్యమంత్రివి కాబట్టి.. హద్దులు, సరిహద్దులు దాటిన తర్వాత నిన్ను కాపాడాలి.. నిన్ను గౌరవించాలి.. అది నా బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. అలాగే కేంద్రం చేస్తున్న అక్రమాలపై నిలదీయాల్సిందేనని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ హయాంలోనూ కేంద్రంతో సఖ్యతగా ఉన్నా దక్కిందేమీ లేదన్నారు. ఓ స్త్రీ రేపు రా' మాదిరి కాంగ్రెస్ పరిపాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లారి లేస్తే ప్రజాపాలన అంటారు. కానీ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. మీ ప్రజా పాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి కూడా అంతే ఉంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటున్నరు. కానీ అత్తాకోడల్లకు పంచాయతీ పెట్టారు. తులం బంగారం, ఆసరా పెన్షన్ల కోసం అత్తాకోడళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అప్పట్లో ఊర్లల్లో గోడల మీద రాసేది ఓ స్త్రీ రేపు రా అని.. ఇవాళ వీళ్ల పరిపాలన కూడా అట్లనే ఉంది. ఏది అడిగినా ఓ స్త్రీ రేపు రా.. మహిళలను కోటీశ్వరులను చేస్తారంటా.. ఎట్ల చేస్తారో తెలియదు కానీ.. 40 శాతం బడ్జెట్‌ను చూసిన తర్వాత ప్రజలకు అర్థమైంది వీళ్ల పాలన అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. రూ. 2500 కోసం ఆడబిడ్డలు ఎదురు

చూస్తున్నారు. బంగారం అన్నారు.. లంకె బిందెలు దొరికినక ఇస్తారా..? కేసీఆర్ కిట్ బంద్ అయిపోయింది. న్యూట్రిషన్ కిట్ ఆగిపోయింది. బతుకమ్మ చీరలు, రంజాన్ తోపా బంద్, ఆశాలు, అంగన్‌వాడీ కార్మికులను మోసం చేశారు. ఇంచా చాలా ఉన్నాయి.. -క్రై-మ్ రేట్ పెరిగిపోతోందని డీజీపీనే స్వయంగా చెప్పారు. ప్రోటోకాల్ వయిలేషన్స్ కూడా జరుగుతున్నాయని కేటీ-ఆర్ పేర్కొన్నారు. హరీశ్‌రావు మీద పెట్రోల్ పోసి చంపేస్తా అని కాంగ్రెస్ నాయకుడు అంటడు.. కానీ చర్యలు, కేసులు ఉండవు. కానీ మా మీద కేసులు, చర్యలు ఉంటాయి. ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ, ఐఆర్ పెండింగ్‌లో ఉన్నాయి. ఐఆర్ అంటే ఇప్పట్లో రాదు.. డీఏ అంటే దయచేసి అడగొద్దు.. పీఆర్సీ అంటే పనికి రాని చర్చలు అని ఉద్యోగులు అనుకుంటున్నారు. అలా పరిస్థితి అయిపోయింది. ఓల్డ్ పెన్షన్ స్కీం ఎప్పుడు తెస్తారో చెప్పాలి. వ్యవసాయ విస్తరణ అధికారులను, పోలీసులను సస్పెండ్ చేశారు.. ప్రజాపాలన ఇలా ఉందంటూ కేటీ-ఆర్ తీవ్రంగా విమర్శించారు. ఇక్కడ సభలో అంత ఫ్రస్టేషన్ ఉంటే కుదరదు. రంకెలు వేస్తామంటే కుదరదు. ప్రతిపక్షాల మీద మాటలతోని డైలాగులతో దాడి చేస్తా అంటే కుదరదు. పరిపాలన అంటే పంచ్ డైలాగులు కాదు. పరిపాలన అంటే మీరు చెప్పిన కష్టాలన్నీ ఉంటాయి. 2014లో కూడా కష్టాలతోనే ప్రారంభించాం. అన్ని సెట్ చేసుకుంటూ ఇక్కడి దాకా వచ్చాం.. కక్ష సాధింపు లేదని రేవంత్ రెడ్డి అంటున్నారు. మరి ఎందుకు బీఆర్‌ఎస్ పథకాలు, ప్రాజెక్టులు రద్దు చేశారు. అప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో టెండర్ అయిపోయింది. కానీ కోపంతో రద్దు చేశారు. ఫార్మా సిటీలు వద్దన్నారు.. ఫార్మా విలేజ్‌లు ముద్దన్నారు. ఏమైంది..? కొడంగల్‌లో ఏం జరిగింది. ఈ విషయంలో సీఎంది తప్పు కాదు.. బిజీగా ఉంటారు. లగచర్లలో ఫార్మా విలేజ్ పెట్టాలనుకున్నప్పుడు మీ సోదరుడితోనో.. మీ నాయకులతో మాట్లాడి ఒప్పించి ఉండాల్సిండే. లగచర్ల రైతుల ధర్నాలు, రాస్తారోకోలు పట్టించుకోలేదు. ఆఖరికి అధికారులు పోతే లొల్లి యింది. దాన్ని మాకు అంటగడితే ఎలా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎవరు ఏమనుకున్నా సరే.. తెలంగాణ జాతిపిత కచ్చితంగా కేసీఆరే.. బూతుపిత రేవంత్ రెడ్డినే అవుతారు అని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎవరో ఏకే47 గురించి చెప్పారు. ఎవరో కాల్చి చంపారంట..? ఏకే47 తో పాటు తుపాకుల గురించి ఆయనకు తెలిసినంత మాకు తెల్వది. తెలంగాణ ఉద్యమంలో ప్రజల మీదకు తుపాకి తీసుకుపోయిన రైఫిల్ రెడ్డి ఆయన. అసలు ఎవరు ఎవర్ని చంపి అధికారం లాక్కున్నారు..? పాపం పాత కాంగ్రెసోళ్లను అందర్నీ ఖతం చేసి ఆయన పదవి లాక్కుని ఇవాళ మమల్ని అంటే ఎలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.




# అవయవదానంపై అసెంబ్లీలో బిల్లు

## అవయవదానానికి తాను సిద్ధమన్న కెటిఆర్



హైదరాబాద్,మార్చి27(ఆర్ఎన్ఎ): అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా చివరి రోజు అవయవ దానం బిల్లును వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. ఈ క్రమంలో బిల్లుపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడారు. కేటీఆర్ అవయవ దానానికి ముందుకొచ్చారు. అవయవదానానికి తాను సిద్ధంగా ఉన్నట్లు- అసెంబ్లీ సాక్షిగా ఆయన ప్రకటించారు. మనం ప్రజా ప్రతినిధులం.. అందరికీ ఆదర్శంగా నిలవాలి. నియోజకవర్గాల్లోనూ అవయవ దానంపై చైతన్యం తేవాలని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో అవయవ దానానికి అందరినీ ప్రోత్సహించే బాధ్యత ప్రజాప్రతినిధులుగా అందరిపై ఉందని చెప్పారు. ఈ విషయంలో పార్టీ అందరి తరఫున తాను మాట్లాడటం లేదని.. వ్యక్తిగతంగా తాను అవయవ దానానికి సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ ప్రకటించారు. స్పీకర్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఆవరణలో అవయవ దానంపై పేపర్ సైనింగ్ క్యాంపెయిన్ నిర్వహించాలని కోరారు. అన్ని నియోజకవర్గాల్లోనూ అవయవ దానంపై క్యాంపులు ఏర్పాటు- చేయాలన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు ఒక రోజు ప్రోగ్రామ్ పెట్టాలని.. అవయవదానం పత్రంపై ఎమ్మెల్యేగా తాను మొదటి సంతకం పెడతానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇదే బిల్లు-పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. 'ట్రాన్స్ ప్లాంటేషన్ ను ఆరోగ్య శ్రీ లో చేయండి. అవయవ దానం చేసిన వారికి ప్రభుత్వ లాంఛనాల తో చేస్తే బాగుంటుంది. ఆ గౌరవం కోసం అయినా అవయవ దానం కి ముందుకు వస్తారని సూచించారు.

# టెన్త్ పేపర్ లీకేజీలో ఇద్దరు అధికారుల సస్పెన్షన్

కామారెడ్డి, (క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పరీక్షా పత్రం లీకేజీ ఘటనలు చోటు- చేసుకుంటున్నాయి. అధికారులు చర్యలు తీసుకుంటున్నా.. లీకేజీలు మాత్రం ఆగడం లేదు. తాజాగా బుధవారం కూడా కామారెడ్డిలో లీకేజీ ఘటన చోటు-చేసుకుంది. జుక్కల్ జిల్లా పరిషత్ పాఠశాలలో సిబ్బంది పరీక్షా పత్రంలోని కొన్ని ప్రశ్నలను లీక్ చేశారు. బుధవారం కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పరీక్షా పత్రం లీకేజీ అయింది. పరీక్షకు కొన్ని నిమిషాల ముందు సిబ్బంది కొందరు ప్రశ్నలను కాగితంపై రాసి బయటకు పంపారు. ఆ ప్రశ్నలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి చర్యలు తీసుకున్నారు. జుక్కల్ పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సునీల్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ భీం, ఇన్విజిలేటర్ దీపికపై సస్పెన్షన్ వేటు వేశారు.

# ఎసిబికి చిక్కిన విద్యుత్ అధికారి

## లంచం తీసుకుంటుండగా పట్టివేత

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): అవినీతి అధికారులను ఎసిబి అధికారులు దాడులు నిర్వహిస్తూ కటకటాల్లోకి నెడుతున్నా వారి తీరు మారడం లేదు. ఎసిబి అధికారులు దాడుల్లో మరో విద్యుత్ శాఖ అవినీతి అధికారి కటకటాల పాలయ్యాడు. జీడిమెట్ల డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎలక్ట్రికల్ ఏఈ ఎస్ సురేందర్ రెడ్డి దొమ్మర పోచంపల్లి సబ్ డివిజన్‌లో పని చేస్తున్నాడు. దొమ్మర పోచంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని బౌరంపేటకు చెందిన ఓ వ్యక్తి కి సంబంధించిన 11 కెవి లైన్ షిఫ్టింగ్ కోసం ఎస్టిమేషన్ వేసేందుకు 30 వేలు రూపాయల లంచం ఆశించడంతో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. బాధితుని ఫిర్యాదుతో గురువారం 2:45 నిమిషాలకు అవినీతి నిరోధక శాఖ సిటీ- రేంజ్ యూనిట్-2 డిఎస్పీ పి.శ్రీధర్ నేతృత్వంలో డి.పోచంపల్లి సబ్ డివిజన్ కార్యాలయంలో దాడులు నిర్వహించిన ఎసిబి అధికారులు బాధితుని దగ్గర నుండి 30 వేలు లంచం తీసుకొని కుడి చేతి ద్వారా ప్యాంట్ జేబులో పెట్టు-కుంటు-ండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టు-కున్నారు. సదరు ఏఈ సురేందర్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా దొమ్మర పోచంపల్లి సబ్ డివిజన్‌లో విధులు నిర్వహిస్తూ పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటు-న్నట్లు- సమాచారం. అతనిని అరెస్ట్ చేసిన అధికారులు విచారణ నిమిత్తం నాంపల్లి ఎసిబి కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా ఎసిబి అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం రహస్యంగా ఉంచుతామన్నారు.

# అప్పులపై కెటిఆర్‌ను ఎకిన రేవంత్

## ఏక మొత్తంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే

## ఎప్పుడెప్పుడు ఎంతెంత చేశారో లెక్కలు చెప్పిన సిఎం



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాణ అప్పులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర అప్పులపై లెక్కలతో సహా ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను అసెంబ్లీలో కడిగిపారేశారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాడే నాటికి రాష్ట్ర అప్పు 72,615 కోట్లు-. ఇతర కార్పొరేషన్ల అప్పు రూ.16,900 కోట్లు-. ఇతర గ్యారెంటీల కింద తెచ్చిన అప్పులు రూ.5000 వేల కోట్లు. ఇవి మొత్తం కలిపి రూ.90,161 కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని బీఆర్ఎస్‌కు అప్పగించాం. 2023లో మళ్లీ మేం అధికారంలోకి వచ్చేనాటికి ఉన్న అప్పులు రూ.6.69 లక్షల కోట్లు-. ఇతర బకాయిలతో కలిపి తెలంగాణ అప్పులు రూ.7.05 లక్షల కోట్లు' అని సీఎం రేవంత్ రెడ్డి లెక్కలతో సహా వివరించి బీఆర్ఎస్‌ను ఇరుకున పెట్టారు. దివాళా తీసిన రాష్ట్రాన్ని మాకు అప్పగించి వెళ్లారని ఫైర్ అయ్యారు. మేం అధికారంలోకి వచ్చాక 15 నెలల్లో రూ.1.58 వేల కోట్లే అప్పు చేశాం. అందులో బీఆర్ఎస్ చేసిన అప్పులకే సగం మిత్తీలు కట్టామన్నారు. రాష్ట్ర అప్పులకు మిత్తీలు కట్టేందుకే రూ.6లక్షల కోట్లు- తేవాల్సిన పరిస్థితి ఉందన్నారు. మీరు చేసిన అప్పులు, తప్పులకు రాష్ట్రం శిక్ష అనుభవించాల్సి వస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ చేసిన రైతు రుణమాఫీపైన సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఏకమొత్తంలో రూ.లక్ష రుణమాఫీ చేస్తామన్నారు.. ఎన్నికలయ్యాక రుణమాఫీకి ఐదేళ్లు పట్టింది.. రెండోసారి రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు చేయలేదని.. తీరా ఎన్నికల ముందు చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్లలో 21 లక్షల మంది రైతులకు రూ.16,908 కోట్లు- రుణమాఫీ చేశారు. కానీ, మేం 25 లక్షల మంది రైతులకు రూ.20 వేల కోట్లు-.. రెండు లక్షల చొప్పున రుణమాఫీ చేశామని పేర్కొన్నారు. వాళ్లు పదేళ్లలో చేసిన దానికంటే మేం పది నెలల్లోనే ఎక్కువ చేశామని.. ఎన్నికల సమయంలో వాళ్లు ఎగ్గొట్టిన రైతు బంధు కూడా మేమే ఇచ్చామని అన్నారు. వాళ్లు పదేళ్లలో చేయలేని పనులను 10 నెలల్లోనే మేం చేస్తే ఓర్వలేక కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని విమర్శించారు.

# పరిశ్రమల స్థాపనను అడ్డుకుంటున్న విపక్షం

## అసెంబ్లీలో సభ్యుల తీరుపై మండిపడ్డ శ్రీధర్ బాబు



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాణ అసెంబ్లీ సమావేశాల చివరి రోజున సభలో తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో మాట్లాడుతూ, ప్రతిపక్షాలు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణాన్ని రూపొందించే ప్రయత్నంలో ప్రభుత్వంపై అవరోధాలు సృష్టించేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్ల ఘటనపై శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఆ ఘటన వెనుక బీఆర్ఎస్ నేతలే ఉన్నారని, రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను రెచ్చగొట్టి భూసేకరణను అడ్డుకున్నారని అన్నారు. ఫార్మా పరిశ్రమల ద్వారా వేలాది ఉద్యోగాలు లభిస్తాయని తెలిసినా, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసేందుకు ప్రతిపక్షాలు అభివృద్ధి ప్రాజెక్టులను అడ్డుకుంటు-న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంపై ప్రతిపక్ష కాంగ్రెస్ హయాంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి నెరవేర్చుతున్నామని, అయితే ప్రతిపక్షాలు ప్రభుత్వం ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించడం విడ్డూరంగా ఉందని శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కుదరకుండా ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని ఆయన ఆరోపించారు. అసెంబ్లీలో మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఈ అంశంపై స్పందిస్తూ, బీఆర్ఎస్ హయాంలో ఫార్మాసిటీ- కోసం రైతుల భూములను బలవంతంగా లాక్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. ఒకేచోట 144 ఫార్మా కంపెనీలను స్థాపిస్తామని చెప్పిన బీఆర్ఎస్, ఆ హామీని నెరవేర్చలేదని విమర్శించారు. అయితే అప్పటి ప్రతిపక్ష నేతలుగా తాము ఫార్మాసిటీ-కి వ్యతిరేకంగా పోరాటం చేయలేదని కూడా ఆయన స్పష్టంగా తెలిపారు.

# లీకేజీ గురించి ప్రశ్నిస్తే కేసులు పెడతారా

## బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): లీకేజీ కుంభకోణం నుంచి తప్పించుకోవడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మళ్లీ తన అలవాటు- ప్రకారం అడ్డదారులు తొక్కుతున్నారని బిఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పదవ తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీని ప్రశ్నిస్తే కేసులు పెడతారా..అని నిలదీశారు. లీకేజీ మాఫియాకు, కాంగ్రెస్ నాయకులకు ఉన్న సంబంధాలను ప్రజలకు చెప్పడం నేరమా..? అని అడిగారు. కెటిఆర్ దళితులను ఏమన్నారు.. ఎక్కడ ఎవరిని దూషించారని అట్రాసిటీ- కేసు పెట్టారు..? అని నిలదీశారు. ఆయనకు నిందితుల కులం తెలిసే అవకాశముందా..? అని అడిగారు. పదవ తరగతి విద్యార్థుల్లో ఎస్‌సి, ఎస్‌టిలు లేరా.. వారికి జరిగిన అన్యాయంపై కెటిఆర్, క్రిషాంక్ మాట్లాడకూడదా..? అని ప్రశ్నించారు. 80 మంది గురుకుల విద్యార్థుల ప్రాణాలు తీసిన రేవంత్ ప్రభుత్వంపైనా, ఎస్‌సి సబ్ ఎ÷-లాన్ నిధులను పక్కదారి పట్టించినందుకు, యాదాద్రిలో ఉప ముఖ్యమంత్రిని అవమానించినందుకు, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని గేట్లు-మూసి బంధించినందుకు, అసెంబ్లీ స్పీకర్‌ను దళితుడని అవమానించినందుకు సిఎం రేవంత్ రెడ్డి పైన కేసు నమోదు చేయాలని అన్నారు. చేవెళ్ల, ఇంద్రవెల్లిలో దళితులను మోసం చేసిన రాహుల్ గాంధీ, రేవంత్‌పై కేసు పెట్టాలని పేర్కొన్నారు. లగచర్లలో గిరిజన భూములను కబ్జా చేసిన తిరుపతి రెడ్డిపైనా, గ్రూప్ 1, 2లో వర్గీకరణ హామీ ఇచ్చి మోసం చేసిన రేవంత్‌పైనా అట్రాసిటీ- కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం కూడా చేతకాలేదని ఆరోపించారు. పోలీసులు, అధికారులు ఉండగా నిందితుడు పరీక్ష కేంద్రంలోకి ఎలా వెళ్లారని, జిరాక్స్ సెంటర్లు ఎలా తెరిచాయని అడిగారు.

# మృతదేహాల గుర్తించటానికి టన్నెల్‌లోపలికి వెళ్లిన క్యాడవర్‌డాగ్స్



మహబూబ్‌నగర్ (క్రైమ్ మిర్రర్): దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో క్యాడవర్ డాగ్స్ మృతదేహాల ఆచూకీని గుర్తించడానికి మరోసారి లోపలికి వెళ్లాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం నేపథ్యంలో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటిని నియమించింది. ఆయన ఇక్కడనే ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ఆయన సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయక బృందాలు నిరంతరాయంగా కృషి చేస్తున్నాయని, రోజుకు మూడు షిఫ్టులుగా 600 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని వెల్లడించారు. సహాయక బృందాల మధ్య సమన్వయంతో టన్నెల్‌లో ఉన్న మట్టి, టీబీఎం భాగాలు, ఊట నీటిని తొలగిస్తూ సహాయ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వెలువడిన వ్యర్థ పదార్థాలను లోకో ట్రైన్ ద్వారా తరలించడంతో పాటు, అధిక సామర్థ్యం గల పంపుల ద్వారా నీటిని బయటకు పంపిస్తున్నట్లు వివరించారు. సహాయక సిబ్బందికి అవసరమైన ఆహారం, వసతి, ఆరోగ్య సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు కేరళకు చెందిన ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడవర్ డాగ్స్‌ను గురువారం ఉదయం 11 గంటలకు టన్నెల్‌లోకి పంపినట్లు శివశంకర్ వెల్లడించారు.

# ఉగాది ఉత్సవాలకు భారీగా భద్రత



శ్రీశైలం,(క్రైమ్ మిర్రర్): శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో జరుగనున్న ఉగాది బ్రహ్మోత్సవాలకు పోలీసుశాఖ భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలో అక్కడక్కడ జరిగిన ఘటనలు దృష్టిలో పెట్టుకుని బ్రహ్మోత్సవాలకు భారీగా భద్రతా సిబ్బందిని మోహరించినట్లు- ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. అంకిత భావంతో, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తిస్తారన్నారు. రాయలసీమలోని నంద్యాల, కుర్నూలు, కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన ఆరుగురు డీఎస్పీలు, 40 మంది సీఐలు, వంద మంది ఎస్సైలు, సుమారు 1500 మంది సివిల్ పోలీసులు, 200 మంది ఆర్మ్‌డ్ పోలీసులు, 200 మంది ఏపీఎస్పీ పోలీసులు, మరో వంద బంది స్పెషల్ పార్టీ పోలీసులను బందోబస్తులో మోహరించినట్లు- పేర్కొన్నారు. ఉగాది బ్రహ్మోత్సవాల్లో సుమారు 800 సీసీ కెమెరాలు, మూడు డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు- చేసినట్లు- పేర్కొన్నారు. ట్రాఫిక్ కోసం 15 బ్లూకోట్స్, పది రక్షక్ వెహికిల్స్‌ను వినియోగించనున్నట్లు- పేర్కొన్నారు. దొంగతనాలను నివారించేందుకు -క్రై-మ్ పోలీసుల సేవలను వినియోగించనున్నట్లు- తెలిపారు. సెక్యూరిటీ-లో భాగంగా బాంబ్ డిస్పోజల్ టీ-మ్స్, క్యూలైన్స్ వద్ద తనిఖీ చేసేందుకు డీఎఫ్‌ఎండీ, హెచ్‌హెచ్‌ఎండీల సేవలు వినియోగించనున్నట్లు- పేర్కొన్నారు. సమావేశంలో నంద్యాల ఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, ఆత్మకూరు డీఎస్పీ రామంజీ నాయక్, శ్రీశైలం టౌన్-1 సీఐ జీ ప్రసాదరావు పాల్గొన్నారు.


# టెన్త్ పేపర్ లీకేజీపై నిరసన

## బోర్డు కార్యాలయం ముందు బిఆర్ఎస్‌వి ధర్నా




హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): రాష్ట్రంలో పదవ తరగతి ప్రశ్నపత్రాలు లీక్ అవ్వడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని ఎస్ఎస్‌సీ బోర్డు కార్యాలయాన్ని ముట్టించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ధర్నా నిర్వహించారు.సీమాంధ్ర కార్పొరేట్ విద్యాసంస్థలతో కుమ్మక్కయి పదోతరగతి ప్రశ్నపత్రాలను రేవంత్ రెడ్డి అమ్ముకున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్నప్పటికీ పరీక్షలకు ముందు సమీక్షించకుండా, పరీక్షలు నిర్వహించడం వల్లే నకిరేకల్, మంచిర్యాల, వికారాబాద్, జుక్కల్‌లో పేపర్ లీకు జరిగిందని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ బాధ్యుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్ భాధ్యులను వేంటనే ఆరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు నాలుగు పరీక్షలు నిర్వహిస్తే నాలుగు ప్రశ్నపత్రాలు లీక్ అవ్వడం చూస్తుంటే విద్యాశాఖ ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలతో కుమ్మ-క్కై-÷-క కాంగ్రెస్ ఎమ్మెల్యేలే లీకులకు పాల్పడటం సిగ్గుచేటు- అన్నారు. పరీక్షలు సరిగ్గా నిర్వహించమని కోరితే రేవంత్ రెడ్డి డైరెక్షన్లో కేటీ-ఆర్‌పై నకిరేకల్‌లో అక్రమ కేసు పెట్టారన్నారు. ముఖ్యమంత్రి పేషి నుండి ఆర్డర్ రాగానే సెకండ్లలో కేసులు నమోదు చేస్తున్నారు.

ఎడిటోరియల్



## త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ప్రచారం

### మండుటెండల్లో రాజకీయ నేతలకు పరీక్ష

**త్వ**రలోనే స్థానిక ఎన్నికలంటూ ప్రచారం సాగుతోంది. అలాగే మంత్రివర్గ విస్తరణ కూడా జరుగనుందని ప్రచారం సాగుతోంది. అనేక హామీలను అమలు చేశామని చెప్పుకుంటున్న అధికార కాంగ్రెస్ స్థానిక ఎన్నికలను నిర్వహించేందుకు సమాయత్తం అవుతోంది. మొన్నటి ఫిబ్రవరిలో అని ఊరించారు. బిసి, ఎస్సీ రిజర్వేలషన్లపై హామీలను నెరవేర్చామని అంటున్నారు. పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడే ఎన్నికలకు వెళ్లాలని చూస్తోంది. ఇప్పుడు రాజకీయ వాతావరణం తమకు అనుకూలంగా

ఉందని అన్ని పార్టీలు భావిస్తున్నాయి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందన్న భావనలో బిఆర్ఎస్, బిజెపి నేతలు ఉన్నారు. అందుకే ఏప్రిల్, మేలో స్థానిక ఎన్నికలు వస్తే ఎదుర్కోవడానికి ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. మండుటెండలు తెలంగాణతో పాటు ఎపిలోనూ వివిధ పార్టీల కార్యకర్త లకు పరీక్ష పెట్టబోన్నాయి. అన్ని పార్టీలు కూడా ఆందోళనలకు సిద్ధం అవుతున్నాయి. స్థానపిక ఎన్నికలు రాబోతున్న తరుణంలో అందుకు అనుగుణంగా రాజకీయ పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. ఇందుకోసం

వివిధ కార్యక్రమాలను రూపొందించుకుంటున్నాయి. వచ్చే నెలలో బిఆర్ఎస్ వార్షికోత్సవం ఉంది. అలాగే కెటిఆర్ పాదయాత్రను ప్రకటించారు. కాంగ్రెస్ కూడా ప్రజల్లోకి వెళ్లాలని యోచిస్తోంది. ఎపిలో టిడిపి కూడా అసెంబ్లీ సమావేశాలు ముగియడంతో పలు కార్యక్రమాలు చేయనుంది. ఈ క్రమంలో పార్టీల్లో ఉన్న కార్యకర్తలంతా ఎండల్లో పడి పోరాడాల్సి ఉంటుంది. ఎండలు ఆందోళనకరంగా పెరుగుతున్న దశలో పార్టీల కార్యక్రమాలుమరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రజలు ఇంటిపట్టున ఉండి దూరంగా ఉందా మనుకున్నా రాజకీయాల కారణంగా బయటకు రాక తప్పని పరిస్థితులు వస్తున్నాయి. వరుస ఆందోళనతో అధికార పార్టీతో పాటు అనేక పార్టీల కార్యకర్తలు నానాయాతన పడుతున్నారు. మార్చి ఎండలే కదా అని సర్దుకున్నా ఇప్పుడు మండుటెడల్లో ఆందోళనలకు దిగాల్సి వస్తోంది. ఎక్కడ వెనకబడి పోతామో అన్న భయంతో నేతలు కార్యకర్తలను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు. దీనికితోడు రేపటి రాజకీయ పోరాటాలకు ఇప్పటి నుంచే అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాలు రూపొందిస్తున్నాయి. అన్ని పార్టీలు మళ్లీ పోటీకి సమాయత్త మవుతున్నాయి. స్థానిక గెలుపు గుర్రాలను బరిలో దించి పాగా వేసేందుకు వ్యూహారచన చేస్తున్నాయి. ఇప్పటి నుంచే పట్టుపెంచు కునేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు ఎవరికి వారు అంచనాలు వేస్తున్నారు. ఆయా పార్టీల అధిష్ఠానాలు రాబోయే ఎన్నికలపై ప్రత్యేక దృష్టిపెట్టాయి. మరోవైపు ఎండలతో కార్యకర్తలు వాపోతున్నారు. వేసవిని తలచుకుంటేనే భయం వేస్తోందని అంటున్నారు. మొత్తంగా రాజకీయాపార్టీలు తమాందోళనా కార్యక్రమాలతో ఎండలకు మించి పరీక్ష పెడుతున్నాయి. మళ్లీ పార్టీల హడావిడితో తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే ఎన్నికల వేడి మొదలు కానుంది. సర్పంచ్ ఎన్నికలంటే జిల్లాల్లో రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కుతోంది. వామపక్ష నేతలు కూడా మెల్లగా తమ గళాన్ని పెంచారు. ఒకేసారి అన్ని పార్టీలు రోడ్లపైకి వస్తుండడంతో రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. అధికార పార్టీకి ధీటుగానే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్, బీజేపీలు సిద్ధమవుతు న్నాయి. రాష్ట్ర నేతలు, మంత్రులు కావాలనే కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. పోటీగా జిల్లాల్లో సమావేశాలు నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రెండు పార్టీల నేతలు రైతులను మోసం చేసాయని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. మొత్తంగా అన్ని పార్టీల కార్యకర్తలు రానున్న ఎన్నికలు ఎండలను లెక్క చేయకుండా రోడ్డెక్కాల్సిన ఆగత్యం ఏర్పడింది.





## పర్యావరణ విధ్వంసం!

**దే**శంలో ఎండలు ముదరుతున్నాయి. పట్టణాల్లో ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటోంది. గ్రామాల్లోనూ ఎండలు మంటపుట్టిస్తున్నాయి. కోతుల బెడద కారణంగా గ్రామాల్లో ఇంటిముందున్న చెట్లను నరికి వేస్తున్నారు. కోతుల బెడ నుంచి ఇప్పటికి రక్షణకు కార్యాచరణ కానరావడం లేదు. అడవులను వదిలి అవి గ్రామాల్లో తిష్టవేశాయి. ఇక ప్రజలు మొక్కల పెంపకాన్ని వదిలి చల్లదనం కోసం కూలర్లు, ఎసిలు వాడుతున్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ఇదే సందర్భంలో కాలుష్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. మొక్కలు నాటడం,పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న విషయాలను పక్కన పెట్టారు. ఇదంతా ప్రభుత్వాల పని అన్నట్లుగా ప్రజల భావన ఉంది. అందమైన ఇల్లు కట్టుకుంటున్న వారు సైతం నాలుగు మొక్కలు నాటాలన్న స్పృహ లేకుండా పోతున్నది. మొక్కలు నాటేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలు ఫోటోలకు పోజులిచ్చే కార్యక్రమంగా మారింది. తమ ఇళ్లల్లోనే ఓ మొక్కను నాటి గ్రీన్ ఛాలెంజ్ అంటూ ఇంతకాలం ప్రచారం చేసుకున్నారు. నిజానికి గ్రీన్ ఛాలెంజ్ అంటే గ్రామాల రూపురేఖలు మారాలి. కానీ అలా జరగడం లేదు. హరితహారంలో 200 కోట్లమొక్కలు నాటామిన ఘనంగా చెప్పిఉకున్న బిఆర్ఎస్ పాలకులు వాటి ఆనవాళ్లు ఎక్కడో చూపితే బాగుండేది. అలా జరిగితే కనీస మార్పు వచ్చి ఉండేది. చంద్రబాబు ఉమ్మడి ఎపిలో ఇలాంటి ప్రచారాలే చేసినా ఎక్కడా మొక్కల జాడలేదు. ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పు కోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు పర్యావరణ విధ్వంసానికి కారణ మవుతున్నాయి. వాగులూవంకల జాడలేకుండా పోయింది. కొండలు, గుట్టలను తవ్వేస్తున్నాం. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటిలే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. అంటువ్యాధుల నివారణకు పరిశుభ్రత ముఖ్యమని హెచ్చరి స్తున్నా ప్రజలు చలించడం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకుంటున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికి వేస్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు పలు రాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవు తుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో మన వాతావరణంలో మార్పులు రావడం లేదు. అకాల వర్షాలు..తట్టుకోలేని ఎండలు..తట్టుకోలేని చలిగాలులు మనలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పాలకులకు ఇవేవీ పట్టడం లేదు. ఎందుకంటే ఉన్నన్నాళ్లూ పదవి అనుభవించి.. తదుపరి ఏమైతే మాకేంటన్న ధోరణిలో ఉన్నారు. కోట్లాదిమంది చేస్తున్న విధ్వంసం అంటే ప్లాస్టిక్ వాడిపడేం, చెత్తాచెదారం తీసివేయడం వేలల్లో ఉన్న పారిశుద్య సిబ్బందికి సాధ్యం కాదు. కనీసం ఇక్కడైనా ప్రజలను కట్టుబాట్లు పెట్టివుంటే బాగుండేది.

ప్రజలు పారిశుద్య పనులు లాంటివి ఎందుకనో చేయడం లేదు. దీంతో కాలుష్యం మళ్లీ పెరుగుతోంది. ఎక్కడిక్కడ చెత్తకుప్పలు పేరుకు పోతున్నాయి. ప్లాస్టిక్ వాడకంతో కాలువల్లో అవన్నీ నిండి మురుగునీటి పారుదల అస్తవ్యస్తంగా తయారయ్యింది. దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ప్రజలు కూడా చెత్తను బయటకు విసిరేసి చోద్యం చూస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో కాలం గడిపేస్తున్నారు. చెత్త పేరుకుపోయిందని ..అందుకు ప్రభుత్వానిదే బాధ్యతన్నట్లుగా దీరాలు తీస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం లాంటి విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా పట్టింపు లేకుండా ఉన్నాయి. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా..భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటికాయేడు దేశంలో ఎండలు మండి పోతున్నాయి. పర్యావరణ విధ్వంసం పై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగిపోతున్నాడు. ఎండ వేడిమి, వడగాడ్పులతో ప్రజలు అల్లాడి పోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం వణికిస్తే..ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు. పాలకులతో పాటు.. ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుం డటంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణశాఖ నిపుణులు చెబుతున్నారు. దీనిని కనీసం కొంతయినా తగ్గించడానికి కొంతమేరకు అయినా పరిసరాల పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలి. ఇందుకోసం నిరంకుశంగా అయినా ప్రభుత్వాలు ప్రజలను హెచ్చరించాలి. ప్రచండ భానుడి ప్రతాపానికి దేశం అల్లాడుతోందని ఊరుకుంటే ఇకముందు కూడా ఇలాగే ఉంటుంది. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారుతుందనడంలో సందేహం లేదు. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలంటో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకుంటున్నాయి. పాలకులు కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తు న్నారు. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశమనం లభించేది. ప్రభుత్వాలను తిడుతూ కూర్చునే బదులు మన ఇంటినుంచే పరిశుభ్రత అన్నది అలవాటు కావాలి.

(ఆధ్యాత్మిక చింతన)

## బతుకు నావను ఈదే ధైర్యం ఉండాలి !

**క**ష్టాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. జీవితం అంటే వడ్డించిన విస్తరి కాదు. ఎప్పుడు ఎలాంటి ఉపద్రవం వస్తుందో ఊహించడం కష్టం అందువల్ల కష్టాలను తట్టుకుని నిలబడే ఆత్మసథయిర్యం కలిగి ఉండాలి. కుంగిపోతే మనలను ఎవరూ కాపాడలేరు. పదమూడేళ్ల అరణ్యవాసం, ఒక సంవత్సరం అజ్ఞాత వాసం..బతుకంతా అడవుల పాలు. అయినా సరే పాండవులు బతికారు. అరణ్యవాసంతం తరవాత శ్రీరాముడు చక్కగా రాజ్యం పాలించాడు. అడవుల్లో ఉన్నా, రాజ్యాధికారంలో ఉన్నా ఒకేలా ఉండాలని ఈ రెండు పురాణాలు మనలను గుర్తు చేస్తుంటాయి. ఎవరు ఈ బతుకును వద్దన్నారు? చాకచక్యంగా జీవిత నావను నెట్టుకుపోతే ప్రయాణ దూరం తగ్గిపోతుంది. లక్ష్యం చేరువవు తుంది. అన్నీ ఉన్న వాళ్లు బతుకుతారు. ఏమీ లేనివాళ్లు సైతం బతుకుతారు. కళ్లులేనివారు, కాళు లేనివారు కూడా అద్భుతాలు చేస్తున్నారు. సర్వాంగాలతో చక్కటి శరీరం ఇచ్చిన సర్వేశ్వరుడికి మనం ఎంతో రుణపడి ఉండాలి. మరణం గురించి పదేపదే ఆలోచించనక్కర్లేదు. మరణం బతుకు రహస్యం ముడి విప్పుతుంది. బతుకు జీవనసారం అనుభవంలోకి తెస్తుంది. అపరిష్కృతంగా ఉన్న సమస్యను నల్ల బల్ల మీద నుంచి తుడిచి వేస్తే సమస్య పరిష్కారం కాదు. శోధించి, సాధించాలి. జీవించి చూపించి, సత్యాన్ని సాధించాలి.చెట్లు పైకి ఎదుగుతాయి. నిన్నటి వరకు పాకే పిల్లాడు ఈ రోజు నడుస్తాడు. సన్నటి పాయలుగా పారే నది, ప్రవహించి ప్రవహించి సముద్ర రూపం పొందుతుంది. గొప్పగా బతకడంలోనే బతుకు రహస్యం బోధ పడుతుంది. దివ్యంగా బతకడంలో జీవన పరమార్థం నెరవేరుతుంది. బతకడం ఎవరూ నేర్పనక్కర్లేదు. శరీరంలో, మనసులో, ఆత్మలో బతుకు విత్తనం ఎప్పుడో వేశాడు ఆ పైవాడు. దాని మీద ఆనందం అనే ఎరువు వేసి, సంతోషం అనే నీళ్ల జల్లుతూ ఉండాలి.

## పెరుగుతున్న విద్యుత్ వినియోగం

**మం**చినీటురు, విద్యుత్ సరఫరా విషయంలో సిఎం చంద్రబాబు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడా సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. అయితే ఇప్పటికేసమస్యలు ముంచుకొస్తున్నాయి. నానాటికీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా సదరన్ డిస్కం పరిధిలోని ఎనిమిది జిల్లాల్లో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. గతేడాది మార్చితో పోల్చుకుంటే ఈ ఏడాది మార్చిలో యూనిట్లు అధికంగా వినియోగించారు. సదరన్ డిస్కం పరిధిలో కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలు ఉన్నాయి. ఈ ఏడాది మార్చి నుంచే ఉష్ణోగ్రతలు పెరుగుతూ వచ్చాయి. దీంతో ప్రజలు ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వినియోగం పెంచారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టే పనిలో ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ విద్యుత్ వినియోగం పెరిగినందున గ్రామీణ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచకపోతే సరఫరాలో ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని అధికారులు అంటున్నారు. గతంలో ఎన్నడూ ఇంతగా వినియోగంలేదని విద్యుత్ శాఖ గణాంకాలు తెలుపుతున్నాయి. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుదుత్పత్తి, సరఫరా బాగానే ఉన్నా, ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యను తగినంతగా పెంచుకోకుంటే అవి తరచూ పేలిపోయే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎండ తీవ్రతకు రాష్ట్రం నిప్పులకొలిమిలా మారింది. ఉత్తరాది గాలులతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు వాతావరణం బాగా వేడెక్కింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు తీవ్ర వేడి కొనసాగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బయటకు రావడాని కే భయపడుతున్నారు. కోస్తా, రాయలసీమల్లో కొన్నిచోట్ల 40 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో రెండుమూడు రోజులు ఎండ తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పొడి వాతావరణం కొనసాగుతుందని పేర్కొంది. సూర్యుడు సెగలు కక్కుతుండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కొద్దిరోజులుగా గరిష్ఠ ఉష్ణోగ్రత నిత్యం 38డిగ్రీలు దాటు తోంది. ఇప్పుడే ఇలా ఉంటే ఇక ఏప్రిల్,మే నెలల్లో ఎలా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ రోడ్లపై జనసంచారం కనిపించట్లేదు. భూగర్భజలాలు అడుగం టడం, భూతాపం పెరిగిపోవడంతో మంచినీటిసమస్య కూడా అధికం అవుతున్నది. బోర్లువేసి నీటిసమస్య కొంత తగ్గించాలని భావించినా ఎంత లోతుకు తవ్వినా నీళ్లు రాని పరిస్థితులు దాపురించాయి. వేసవి తాపంనుంచి ఉపశమనం పొందేందుకు ప్రభుత్వాలపరంగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. రాష్ట్రంలోని జలాశయాల్లో కూడా



నీటివనరులు వేసవి తాపానికి ఆవిరి అవుతున్నాయి. మండుతున్న ఎండలు అటు శారీరక అస్వస్థతలు పెంచడంతో పాటు ప్రజల దాహార్తిని కూడా పెంచుతున్నాయి. ఉష్ణోగ్రత కు పక్షులు, పశువులు అసువులు బాస్తున్నాయి. ఉదయం పదిగంటలు దాటినప్పటినుంచీ రహదారులన్నీ నిర్మానుష్యం గా మారుతున్నాయి. ఉష్ణోగ్రత ప్రభావం, వడగాడ్పులు తీవ్రతరం కావడంతో రాష్ట్రంలో రేడియేషన్ ప్రభావం కూడా పెరుగుతున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# పెద్దాపురం టి ఎస్ ఆదర్శ పాఠశాలలో పి ఏం శ్రీ ట్వినింగ్ ఆఫ్ స్కూల్ ప్రోగ్రాం విజయవంతం

## విద్యార్థులకు క్రమ శిక్షణే విజయానికి తొలి మెట్టు.. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి





**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల పెద్దాపురంలో నిర్వహించిన సమీప పాఠశాలల పరస్పర సమావేశంలో పి ఎం శ్రీ ట్వినింగ్ ఆఫ్ స్కూల్ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లి, పస్నూర్ పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు మోడల్ స్కూల్ కి వచ్చినప్పుడు వారికి డప్పు దరువులతో ఘనంగా స్వాగతం పలికారు. వారు పాఠశాలలో గల సైన్స్ ల్యాబ్, ఒకేషినల్ ల్యాబ్ లను సందర్శించి ఆనందాన్ని వ్యక్తం చేసారు. అంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు తమ కళా ప్రదర్శనతో పాటలు పాడుతూ, డాన్సులు చేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదవాలని, మంచి క్రమశిక్షణ కలిగిన విద్యార్థు లై వుండాలని, క్రమ శిక్షణే విజయానికి తొలి మెట్టని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య అందుతున్నదని, విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యా బోధన జరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అనేక పథకాల ద్వారా కొంత తోడ్పాటును అందిస్తున్నాయని అన్నారు. ఈ కార్య క్రమంలో ఆదర్శ పాఠశాల పెద్దాపురం, జడ్.పి.హెచ్.ఎస్, నాంపల్లి, పస్నూర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ప్రహ్లాదరావు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిధులతో మంజూరు అయినా సిసి రోడ్డు పనులను గురువారం బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కరణం ప్రహల్లాదరావు పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి గురించి ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో కృషి చేస్తున్నారని వారి సారాధ్యంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు లోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య, బిజెపి పార్టీ కుల్కచర్ల మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, పరిగి నియోజక వర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్,బూత్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు చలివేంద్ర మహేష్, కె.వి.ఆర్ ఫౌండేషన్ ఆర్గనైజర్ రామచంద్రయ్య, ప్రభు,శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గంలో మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలి

### ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి: బోయ లింగస్వామి మాదిగ



**చౌటుప్పల్, మార్చి 27, క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఒక ప్రకటనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా తెలంగాణ విద్యార్థి లోకానికి నాయకత్వం వహించింది మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన బిడ్డలేనని గుర్తు చేశారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దీక్ష చేస్తున్న సమయంలో తెలంగాణ ఉద్యమం నీరు కారుతున్న సమయంలో కెసిఆర్ దీక్షకు మద్దతు తెలిపి తెలంగాణ రాష్ట్ర ఉద్యమన్ని బ్రతికించింది మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన మొదటి ప్రభుత్వం నుండి నేటి వరకు అన్ని ప్రభుత్వాలు మాదిగలను వాడుకొని మోసం చేస్తున్నాయని మాదిగ ఉప కులాలకు మంత్రివర్గంలో ప్రాధాన్యత కల్పించి మాదిగ లకి ఇస్తున్నామని అంటున్నారన్నారు. ఇప్పటికైనా అసలైన మాదిగ బిడ్డలకే మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేశారు.



## టి ఆర్ నగర్ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఢిల్లీ ఐ జి డి అంకిత...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** టి ఆర్ నగర్ అంగన్వాడీ కేంద్రాలలో ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఢిల్లీ అంకిత, సిడిపిఓ మమతా ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలను సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా న్యూట్రిషన్ మరియు అయోడైజ్డ్ సాల్ట్ వాడకంలో ఉపయోగాలు గురించి గర్భిణీలు ,బాలింతలకు ఎంతవరకు అవగాహన ఉంది అనే అంశం పైన వారిని ప్రశ్నలు వేస్తూ వారి నుంచి సమాధానం రూపంలో ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగింది. ప్రతి ఇంట్లో న్యూట్రి గార్డెన్ పెంపకం, ఇంట్లో వండిన ఆహార పదార్థాలని భుజించడం మరియు అయోడైజ్డ్ సాల్ట్ మరియు ఆహార పదార్థాలను నిలువ చేసుకునే విధానాలను మరియు మార్కెట్లో కొన్నటువంటి ప్యాకెట్ పైన ం%ఖీ% అని వ్రాసి ఉన్నటువంటి ఆహార పదార్థాలలో పోషకాలతో కలిపి ఉన్నటువంటి ఆహార పదార్థాలుగా గుర్తించాలని సవివరంగా వివరిస్తూ ఇంకా కూడా ఈ కార్యక్రమాన్ని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి అనే అంశం పైన అంకిత మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిపిఓ మమత తల్లులకు న్యూట్రిషన్ ,హ్యాండ్ వాష్, అయోడైజ్డ్ సాల్ట్ వాడడం గురించిన పూర్తి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిడిపిఓ మమత ,IGD అంకిత,సూపర్వైజర్ లావణ్య, రవికుమార్, సంధ్య, దీన అంగన్వాడీ టీచర్స్ వనిత, రజిత ,గర్భిణీలు ,బాలింతలు, పిల్లల తల్లులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## తాజా మాజీ సర్పంచ్ ల అరెస్టు

### బుగ్గారం పోలీస్ స్టేషన్ లో నిర్భంధం...!



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** బుగ్గారం మండలంలోని తాజా మాజీ సర్పంచ్ లను, మహిళా సర్పంచ్ ల భర్తలను గురువారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి బుగ్గారం పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. పెండింగ్ బిల్లుల కోసం నిరసనలతో పాటు తాజా మాజీ సర్పంచ్ లు అసెంబ్లీని ముట్టడించ కుండా ఆపేందుకు పోలీసులు బుధవారం రాత్రి నుండే వీరిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సర్పంచ్ పదవీ కాలంలో అప్పులు చేసి అభివృద్ధి పనులు చేశామని అన్నారు. అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు మొత్తం చెల్లించి మమ్మల్ని ఆదుకోవాలని వారు కోరారు. శాంతి యుతంగా మా నిరసనలు తెలుపుతూ మా బిల్లులు చెల్లించాలని కోరితే అక్రమంగా అరెస్టు చేసి నిర్భంధించడం అన్యాయం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గంగాపూర్, యశ్వంతరావు పేట సర్పంచ్ లు బోరగండ్ల జగన్, కోల రాజు లతో పాటు బుగ్గారం, చిన్నాపూర్, షేకల్ల, సిరికొండ సర్పంచ్ ల భర్తలు మూల శ్రీనివాస్ గౌడ్, ధమ్మ నర్సింగ్, వెల్కటూరి రమేష్, చెన్నమల్ల ప్రవీణ్ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

## గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక వనరులను పెంచుకోవాలి

### కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక వనరులను పెంచుకోవాలని గ్రామానికి అవసరమైన ఆర్థిక వనరులు పెంచడంలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత పోషించాలని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్పూర్ గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో హాయ్ బజార్ వేలాన్ని నిర్వహించారు.తై బజార్ వేలం పాటలో ముజాహిద్పూర్ గ్రామానికి చెందిన కిన్నెర కిష్టయ్య 1.65000 వేల రూపాయలకు దక్కించుకున్నాడు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ చంద్ర భూపాల్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు అనంతయ్య, మాజీ సర్పంచ్ సార శ్రీనివాస్, గ్రామ పెద్దలు పెంటయ్య, పడగళ్ల యాదయ్య, షర్పుద్దీన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పండుగలు ప్రజల్లో సోదరభావాన్ని పెంపొందిస్తాయి: రాజ్ కుమార్ రెడ్డి

### నారాయణపేట జామా మసీదు వద్ద ఇఫ్తార్ విందు

నారాయణపేట, క్రైమ్ మిర్రర్: పండుగలు అన్నివర్గాల ప్రజల్లో సోదరభావాన్ని నింపుతాయని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులో భాగంగా నారాయణపేట జామా మసీదు వద్ద గురువారం సాయంత్రం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి హాజరై ముస్లిం సోదరులకు పండ్లను తినిపించి ముందస్తుగా ఈద్ ముబారక్ చెప్పారు. అంతకుముందు నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డి తదితరులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పండుగలను అన్నివర్గాల ప్రజలు కలిసిమెలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహ్మద్ తహి చాంద్, అమీరుద్దీన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ, బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్యయాదవ్, ముస్లిం సోదరులు మహ్మద్ షాబుద్దీన్, షరీఫ్ ఖురేషి, సయ్యద్ షా గయాసుద్దీన్ ఖాద్రి, సయ్యద్ షా మోసిన్, అబ్దుల్ అజీజ్, మహ్మద్ యూసుఫ్ చాంద్, మహ్మద్ అఖిల్ చాంద్, మహ్మద్ గౌసి తాజ్, మహ్మద్ ఉస్మాన్, రహీం షేక్, ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, హన్మంత్, వై.సంతోష్, శివరాజ్, నర్సింహులు, ఎం.సంతోష్, అశోక్ బసుదే, అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.





## మసీదుగూడెంలో భాజపా ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ దరఖాస్తుల సేకరణ



చౌటుప్పల్, మార్చి 27, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగా అనేక హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 15 నెలలు గడిచిన ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను నెరవేర్చకపోవడంతో మసీదుగూడెం భాజపా ఇంచార్జ్ తేలుకుంట్ల శ్రీధర్ ఆధ్వర్యంలో మండలంలోని మసీదు గూడెంలో గ్రామంలో ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2,500 వృద్ధాప్య పింఛన్లు, చేయూత 4000 ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రజల నుండి ప్రజాభిప్రాయం దరఖాస్తుల సేకరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. దరఖాస్తులను మండల రెవెన్యూ అధికారులకు, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ లకు అందజేస్తామని తెలిపారు. 6 గ్యారంటీల పథకాలు అమలు చేసేవరకు భారత జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం వల్ల ప్రజల నుండి మంచి స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకని మల్లేష్ యాదవ్, కట్ట కృష్ణ, కాయితి ముత్యాలు, దేవరకొండ సైదా చారి, తెలుకుంట్ల శ్రీకాంత్, దిండు భాస్కర్, వినయ్ రెడ్డి, కొండూరు వికాస్, మోర నాగేష్, మేకల మల్లారెడ్డి, వాకిటి శివా రెడ్డి, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై వివక్ష చూపుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి : అందుగుల సత్యనారాయణ

## 20 సంవత్సరాలు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి సేవ చేసిన ఇజ్రాయిల్

## దళితులపై నిర్లక్ష్యం వహించడంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అంతర్యమేమిటి....?

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై మండిపడ్డ దళిత సంఘాల నేతలు



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్) :** ప్రముఖ సీనియర్ కాంగ్రెస్ నేత దళిత నాయకుడు, న్యాయవాది ఇజ్రయిల్ కి ఘనంగా నివాలి అర్పించిన కందుకూరు దళిత నాయకులు.అందుగుల సత్యనారాయణ, జగన్,సమతా,సుందర్, యాదయ్య, ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ...మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దళితుల పట్ల వివక్ష వ్యతిరేక దోరణి చూపుతుందని,ఇజ్రాయెల్ కు సంతాపం కూడా తెలిపే సమయం కూడ లేదా ...? అని ప్రశ్నించారు. సబితపై నిప్పులు చెరిగిన దళిత జాగృతి సేవ సమితి అధ్యక్షుడు అందుగుల సత్యనారాయణఆరోపణ,ప్రముఖ సీనియర్ కాంగ్రెస్ నేత మహేశ్వరం న్యాయవాది ఇజ్రాయిల్ దారుణంగా హత్య జరిగిన స్పందించని సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం ఎమ్మెల్యేకి దళితులు కనపడలేదు కనీసం ఇజ్రాయెల్ కుటుంబానికి ఓదార్చి నా పాపాన పోలేదు నియోజవర్గ%శీ% లో ఎవరు మరణించిన ఆ కుటుంబాన్ని పరామర్శించిన ఘనత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఉంది కానీ ఓ దళితుడు ఇజ్రాయెల్ దళితుల ముద్దు బిడ్డా మహేశ్వరం సీనియర్ నేత న్యాయవాది ఇజ్రాయెల్ మొదటి నుంచి సబితా ఇంద్రారెడ్డికి ముఖ్య అనుచరుడి గా సబితా ఇంద్రా రెడ్డి కాంగ్రెస్ నీ విడిన ఇజ్రాయెల్ కాంగ్రెస్ లో నే కొనసాగినాడు మా దళిత బిడ్డా ఇజ్రాయెల్ కుటుంబాన్ని పరామర్శించిన పాపాన పోలేదన్నారు ఇది చాలా దురదృష్టం....ఎలక్షన్స్ కు దళితుల ఓట్లు కావాలి కానీ నియోజకవర్గ దళితుల బాగోగులు మాత్రం అవసరం లేదా అన్నారు ఈ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డి కి విన్నపం. ఇజ్రాయిల్ కుమార్తె లకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి కుటుంబాన్ని ఆదుకోవాలి అని కందుకూరు దళిత నాయకులు సత్యనారాయణ, సమతా జగన్, యాదయ్య, సురేందర్, డిమాండ్ చేశారు ఇజ్రాయెల్ కుటుంబాన్ని ఆదుకునే వరకు ఆ కుటుంబం వెంటె ఉంటామని దళిత నాయకులు తెలిపారు.శుక్రవారం కందుకూరులో శాంతి ర్యాలీ తో పాటు అంబేత్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తాం అని ఇజ్రాయెల్ కుటుంబాన్ని ఈ ప్రభుత్వం ఆదుకునే వరకు ఇజ్రాయిల్ కుటుంబానికి దళితులు అందరూ అండగా ఉండాలి అని కోరారు.



# ఇండియన్ ఆర్మీకి ఎంపికైన ఇప్పాయిపల్లి గ్రామ యువకులు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:రెక్కాడి తేనే గానీ డొక్కాడని పేద కుటుంబాలకు చెందిన యువకులు వారి యొక్క తల్లిదండ్రులు కాయకష్టం చేసి టెన్త్ ఇంటర్ వరకు చదివించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల పై చదువులు చదవలేక తల్లిదండ్రులు కష్టపడ్డ తీరును చూసి యువకులు రాత్రి పగలు కష్టపడి ఇండియన్ ఆర్మీలో ఉద్యోగాలను సంపాదించారు.వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన జంగం యాదయ్య కుమారుడు జంగం గణేష్,మెరుగు శ్రీశైలం కుమారుడు మెరుగు అఖిల్, పినేమోని ఎల్లయ్య కుమారుడు పినేమోని అభిలాష్,ఇండియన్ ఆర్మీకి ఎంపికయ్యారు. వీరు ఇండియన్ ఆర్మీలో ఎంపిక కావడం వల్ల గ్రామంలోని పలువురు యువకులు వారి యొక్క తల్లిదండ్రులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# శ్రీ బాలాజీ రామకృష్ణ స్వామి వారి ఒడిబియ్యంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ



చౌటుప్పల్, మార్చి 27, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో స్వామివారి ఒడిబియ్యాన్ని వండి భక్తులకు గురువారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవస్థాన కమిటీ నిర్వహించారు. అందులో భాగంగా దేవస్థాన కమిటీ స్వామివారి కి ఒడి బియ్యం పోశారు. అట్టి ఒడిబియ్యాన్ని గురువారం వండి భక్తులకు అన్న ప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అద్యక్షుడు నాగిళ్ళ రామచంద్రం, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, గౌరవ అద్యక్షుడు గుజ్జుల సురేందర్ రెడ్డి, గౌరవ సలహాదారులు బత్తుల శ్రీశైలం గౌడ్, బడుగు మాణిక్యం, కమిటీ సభ్యులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఉప్మాగుల శ్రీను, ఊదరి శ్యామ్, ఎలుకరాజు మల్లేష్ (నాగరాజు), కానుగు శేఖర్, తొర్పునూరి మల్లేష్ గౌడ్, తొర్పునూరి నరసింహ గౌడ్, ఆరుట్ల లింగస్వామి, నకరెకంటి శ్రీశైలం, చెవగొని మహేష్ గౌడ్, ఉయ్యాల పల్లవి, బడుగు పద్మ, ఉదారి యాదయ్య, నల్ల గణేష్ యాదవ్, అన్నప్రసాద వితరణ పోషకులు ప్రియాంక హాస్పటల్ డాక్టర్ శ్వేత ప్రియాంక సుధీర్, బాల్యం వెంకటచలపతి, నాంపల్లి శ్రీను, ఊదరి మారయ్య, చెవగొని రమేష్ గౌడ్, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆలయం అర్చకులు పగిడోజు సంతోష్ కుమార్, భక్తులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకోని మహిళ ఆత్మహత్య



గండిపేట్(క్రైం మిర్రర్): ఉరి వేసుకోని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అంజలిరాయ్ దాస్, సబితారాయ్ కర్మాకర్(22) భార్యభర్తలు. వీరికి నాలుగు సంవత్సరాల బాలుడు సంతానం. నార్సింగి ప్రాంతంలో ఉంటూ పనులు చేసుకుంటున్నారు. గురువారం ఉదయం భర్త అంజలిరాయ్‌దాస్ పనికి వెళ్లాడు. ఇంట్లో భార్య, కోడుకు ఇద్దరు ఉన్నారు. మధ్యాహ్నం సమయంలో భార్య ఫోన్‌కు ఫోన్ చేయగా ఆమె సమాదానం ఇవ్వలేదు. దీంతో ఇంటికి వచ్చి చూడగా తలుపులు లోపటి నుంచి పెట్టి ఉన్నాయి. అనంతరం స్థానికుల సహాయంలో తలుపులు బద్దలు కొట్టి చూడగా సబితారాయ్ రాడ్‌కు టవల్‌తో ఉరి వేసుకోని కనిపించింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకోని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పేదలతో మున్సిపల్ కమిషనర్ ఎట 'కారం'..!

- మొన్న హిమాయత్ నగర్ లో..నిన్న ఎన్కేపల్లిలో అత్యుత్సాహం
- ట్యాక్స్ కట్టలేదని తాగునిటికి తాళం
- కాస్త గడువు కావలన్నా కనికరించకుండా తాళం వేసారు
- వడ్డీ వ్యాపారుల తరహాలో ఒత్తిడి చేస్తున్న వైనం
- అదికారుల తీరు పట్ల తీవ్రంగా మండిపడుతున్న ప్రజలు



చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):మొయినాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ ఆర్థిక సంవత్సరం ముగుస్తుండటంతో పన్నుల వసూళ్ల పేరిట పేదలపై ఎక్కడలేని ఎటకారం ప్రదర్శిస్తున్నారని ప్రజలు బాధపడుతున్నారు.క్షేత్ర స్థాయిలో సమస్యలతో సహవాసం చేస్తున్నామని,కనికరం చూపాలన్న విజ్ఞప్తులను పట్టించుకోకుండా పన్నులు వసూళ్లు చేసే లక్ష్యంతో పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితులు వాపోతున్నారు.మొన్న ఎన్కెపల్లిలో ట్యాక్స్ కట్టాలంటూ కమిషనర్ జులుం ప్రదర్శించారు.తాము రోజు వారి కూలీనని..ప్రస్తుతం పన్ను చెల్లించే స్థితిలో తాము లేమని..రెండు రోజులు గడువు ఇవ్వాలని మహిళలు మున్సిపల్ కమిషనర్ ఖాజా మోయిజుద్దీన్ కు వేడుకున్న కనీసం కనికరం చూపకుండా ప్రజల దాహార్తిని తీర్చే తాగునిటీకి తాళం వేసి తమ పరువు తీసే విధంగా వ్యవహరించిందని ఆవేదన వ్యక్తం చేశారు.పన్నుల కోసం మున్సిపల్ అదికారుల తీరుపట్ల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పన్నుల పేరిట ఇలా మొ%శీ%డిగా వ్యవహరించడం సరికాదని ప్రజలు మండిపడుతున్నారు.ఈ విషయమై మున్సిపాలిటీ కమిషనర్ ను వివరణ కోరెందుకు యత్నించగా అందుబాటులోకి రాలేరు.



# వైఎస్ఆర్ కాలనీలో ఇఫ్తార్ విందు

గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీలోని వైఎస్ఆర్ కాలనీలో ఇఫ్తార్ విందు గురువారం ఘనంగా జరిగింది. సౌదీ అరేబియాలో మక్కా మదీనాకు వెళ్లి దర్శశనం చేసుకోని వచ్చిన డాక్టర్ మహ్మద్ ఆదిల్ ఈ సందర్భంగా ఇఫ్తార్ పార్టీని నిర్వహించారు. ముస్లీం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రార్థనలు నిర్వహించి రంజాన్ ఉపవాసం విడిచి ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ బషీర్, సయ్యద్ రెహాన్, సయ్యద్ ఫహీమ్, మహ్మద్ ఆజామ్, మహ్మద్ నసీర్, మహ్మద్ నిజామ్, మహ్మద్ నూర్, సయ్యద్ నజీమ్, ఎండి అస్లాం, ఎండి అఖీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తిపన్ను వసూలు ప్రక్రియను ముమ్మరం చేయాలి

## రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్

గండిపేట్(క్రైం మిర్రర్): ఆస్తిపన్ను వసూలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ అన్నారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, ఏఎంసీలతో ఆస్తిపన్ను వసూలుపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఆస్తిపన్ను వసూలుకు చివరి తేదీ దగ్గరపడిందన్నారు. బకాయి ఉన్న పన్నులను వెంటనే వసూలు చేయాలన్నారు. టార్గెట్‌ను వంద శాతం పూర్తి చేసేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉన్నారు.



# సీఎం సహాయ నిధి సహకారంతో యువకుడికి అరుదైన శాస్త్ర చికిత్స

## మూడు నెలల కష్టపడి శాస్త్ర చికిత్స చేసిన డాక్టర్లు

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ 35 లక్షల ఎల్‌వోసీ అందించడంతోనే ఇది సాధ్యమైంది



**గండిపేట్(క్రైం మిర్రర్):** నిమ్స్ ఆసుపత్రి ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ అమ్రేష్, డాక్టర్ గోషాల్, వైద్య బృందం నేతృత్వంలో యూఎస్ఏ డాక్టర్ల సంయుక్త సౌజన్య సహకారంతో పూజారి అనిల్‌కుమార్‌కు గుండె మార్పిడి అరుదైన శాస్త్ర చికిత్స విజయవంతంగా చేయడం హర్షనీయం, అభినందనీయమని కాటం సూర య్యగౌడ్ అన్నారు. మూడు నెలల పైచిలుకు ఆ యువకుడికి డాక్టర్లు వారి పర్యవేక్షణలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి కంటికి రెప్పలా కాపాడి మార్చి 8వ తేదీన గుండె మార్పిడి శాస్త్ర చికిత్స విజయవంతంగా చేసి పునర్జన్మ ప్రాసాదించి చరిత్ర సృష్టించిన డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. గుండె వ్యాధితో బాధపడుతున్న అనిల్‌కుమార్ ఆరోగ్య పరిస్థితి విషమించడం గమనించి తల్లిదండ్రులు ఆవేధన చెందుతున్న సమయంలో వారికి తాను మనోధైర్యాన్ని కల్పించి అనిల్‌కుమార్‌ను నిమ్స్ ఆసుపత్రిలో డిసెంబర్ 3వ తేదీన అడ్మిట్ చేయించడం జరిగిందన్నారు. 36 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్‌వోసీని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ నుంచి తీసుకోని గుండె మార్పిడి శాస్త్ర చికిత్స చేయించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వాటికి శ్రీహరి కూడా పూర్తిగా సహాయ సహకారాలు అందించారు వారికి మరి ముఖ్యంగా ప్రభుత్వం ద్వారా పూర్తిగా ఆర్థిక సాయం లభించడం అందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గుండె మార్పిడి విజయవంతమై ఆరోగ్యంగా ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అవుతున్న శుభ సందర్భంగా నా జీవితానికి సంతృప్తి కలిగించిన రోజు ఏదైనా ఉందంటే అది ఇదే రోజు అన్నారు. మరి అనిల్‌కుమార్ కుటుంబ సభ్యులు తమ సంతోషాన్ని వ్యక్తం చేయడం వారి కళ్లల్లో ఆనందాన్ని చూసినప్పుడు మరీ మరీ సంతృప్తిని కలిగించిందన్నారు.

## ప్రేమ పేరుతో యువతికి గర్భం...

# నిందితుడికి 27 ఏళ్ల జైలు...

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




**క్రైమ్ మిర్రర్, నల్గొండ బ్యూరో :** దళిత యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి, మోసం చేసిన నిందితుడికి 27 ఏళ్ల జైలు శిక్ష విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం కనగల్ మండల పరిధిలోని పర్వతగిరి గ్రామానికి చెందిన నల్లబోతు జగన్ గుర్రంపోడు మండలం శాఖపురం గ్రామానికి చెందిన యువతికి మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసిన తరువాత మాట మార్చగా బాధితురాలు నిందితుడు నల్లబోతు జగన్ పైన గుర్రంపోడు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు Cr.No.84/2019, SC.No.88/2020 U/s 417, 420, 376(n) IPC &Sec 3 (2) (v) of SC/ST (POA) Act-1989 of PS Gurrampode%. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహించి సరైన ఆధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. నిందితునికి గురువారం జిల్లా అదనపు సెషన్ & ఎస్సి ఎస్టీ కోర్ట్ సెక్షన్ 376(2)(%n) IPC% కింద నిందితుడికి పది (10) సంవత్సరాల జైలు మరియు RS 1000/- జరిమానా, మరియు %ూజ/ూ (ూూూ%) చట్టంలోని సెక్షన్ 3(2)(v) కింద నేరానికి నిందితుడికి పది (10) సంవత్సరాల జైలు తో పాటు RS% 1000/- జరిమానా, అలాగే ఐపీసీ సెక్షన్ 420 కింద నేరానికి నిందితుడికి ఏడు (7) సంవత్సరాల జైలు మరియు RS. 1000/- జరిమానా కలిపి నిందితునికి మొత్తం 27 సంవత్సరాల జైలు శిక్ష విధించడం జరిగింది. ఈ కేసులో సరైన ఆధారాలను సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసిన అప్పటి విచారణ అధికారులు SDPO లు S.మహేశ్వర్, T.ఆనంద్, ASI వీణ. ఖలీల్ అహ్మద్, PS గుర్రంపోడ్, ప్రస్తుత A.S.P పి.మౌనిక, SHO పి.మధు, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పిఎస్ గుర్రంపోడ్, CDO MD.ఇంతియాజ్ హమ్మద్, లైజన్ అధికారులు పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.



## ఉగాది పంచాంగ శ్రవణం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి :** ఉగాది పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించే పంచాంగ శ్రవణం ఆహ్వాన పత్రికను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రతి ఏటా ఉగాది పండగ పురస్కరించుకొని చైతన్య నగర్ హనుమాన్ దేవాలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించడం ఆనవాయితిగా వస్తుందని తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రజలందరూ పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు రామచంద్రా రెడ్డి, చంద్ర శేఖర్, శ్రీ రాములు, శీనయ్య, మల్లేష్ యాదవ్, శంకర్, అశోక్, వెంకటేష్, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో వచ్చిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు..యరుగండ్లపల్లి గ్రామానికి చెందిన ఏడుదొడ్ల బాల్రెడ్డికి 19000 రూపాయలు, తోడేటి యాదయ్యకు 60000 రూపాయలు, బట్లపల్లి గ్రామానికి చెందిన సురిగి చంద్రమ్మకు 48000 రూపాయలు, కేశగోని నారాయణకు 19000 రూపాయల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాందాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ ముందుండే నాయకుడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని, వారి సేవలు అభినందనీయమని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీను యాదవ్, నాంపల్లి మర్రిగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెనమనేని రవీందర్ రావు, మాజీ ఎంపీటీసీ ఎరుపుల శ్రీశైలం, మాజీ ఎంపిటిసి వెంకటపేట బాలయ్య, మాజీ సర్పంచులు మాస నిలిమా చంద్రశేఖర్, పాక నగేష్ యాదవ్, జంగిలి రవి, ఐతపాక జంగయ్య, నక్క తిరుపతయ్య, మల్ మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల రాములు గౌడ్, మాధగోని మహేష్ గౌడ్, మేతరీ శంకర్, బడేటి వెంకటేష్, సలుఓజు భిక్షమాచారి, గ్యార వెంకటేష్, లపంగి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు..

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన అషం పరుక్



**సంస్థాన్ నారాయణపుర్, మార్చి 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలోని మహిబు మియ మాజిద్ లో రంజాన్ మాసం సందర్భంగా అషం పరుక్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో

సయ్యద్ జంగిర్ కుమారుడు వాజిద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాజిద్ మాట్లా డుతూ నా సొంత గ్రామంలో రంజాన్ విందులో పాల్గొనటం నాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు.మా గ్రామంలోని పెద్దలు నన్ను ఆప్యాయంగా పలకరించాడు చిన్న నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరినీ పలకరించాడు రాబోయే రోజుల్లో మాజిద్ కు న వంతు సహాయం చేస్తాను అన్నారు ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమం ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## మాడ్గుల పిహెచ్ సిని సిహెచ్ సి గా మార్పు పట్ల హర్షం

### రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ హుస్సేన్..

మాడ్గుల మార్చి 27(క్రైమ్ మిర్రర్): మాడ్గుల మండల కేంద్రంలో ప్రస్తుతమున్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని 30 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్ గా స్థాయి పెంచుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విలువరించిన విషయం విధితమే.సిహెచ్ సి భవన నిర్మాణానికి,యంత్ర సామాగ్రి కొనుగోలుకు అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ సూదిని పద్మా రెడ్డి సహకారంతో ప్రభుత్వం 12కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరుచేయడం హర్షనీ యమని రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ హుస్సేన్ అన్నారు.ఈ మేరకు మాడ్గుల పిహెచ్ సిని 30 పడకల సిహెచ్ సిగా స్థాయిపెంపుకు కృషిచేసిన అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ సూదిని పద్మా రెడ్డికి,నిధులు మంజూరుచేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,రాష్ట్ర వైద్యారోగ్యశాఖామాత్యులు దామోదర రాజనర్సింహ్మకు,టిపిసిసి కార్యదర్శి సూదిని రామ్ రెడ్డికి మాడ్గుల మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.గురువారం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో అభ్యుదయ పౌండేషన్ చైర్మన్ సూదిని పద్మారెడ్డిని వారి స్వగృహంలో కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి మాడ్గుల మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపినట్టు రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ హుస్సేన్ తెలిపారు.



## డంపింగ్ యార్డ్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

### జేఏసీ నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి

### 51 వ రోజుకు చేరుకున్న నిరసనలు

క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి : డంపింగ్ యార్డ్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదని జేఏసీ నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి అన్నారు.. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి ప్యారానగర్లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని మండల ప్రజలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 51వ రోజుకు చేరుకుంది. దీక్షకు వివిధ ప్రజా సంఘాలు, రైతు సంఘాలు మద్దతు తెలియజేశాయి. 51వ రోజు నల్లవల్లి కొత్తపల్లి గ్రామాలతో పాటు.. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. మున్సిపాలిటీ కేంద్రంలో టెంట్ హౌస్ ఫ్రెండ్స్ సభ్యులు రిలే నిరాహార దీక్షలో పాల్గొని తమ వ్యతిరేకతను ప్రకటించారు. ఈ సందర్భంగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి దీక్షకు మద్దతుగా సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "డంపింగ్ యార్డ్ వల్ల పర్యావరణ నాశనం అవడంతో పాటు, ప్రజల ఆరోగ్య సమస్యలు పెరిగి, రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ఈ యార్డ్ను రద్దు చేసే వరకు మా పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ చిమ్ముల జయపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, రాష్ట్ర రైతు సంఘాల సమైక్య మాజీ అధ్యక్షుడు మంద బలరాం రెడ్డి, సీపీఐ నాయకుడు దోమడుగు బాలరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు సదానంద రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షుడు మద్దుల బాలరెడ్డి, కాలకంటి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన గొల్లపల్లి మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు ఏరావేని రమేష్...!

జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్): గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఏరావేని రమేష్ ఆధ్వర్యంలో తిరుమలాపూర్ లో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఏరావేని రమేష్ ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షను విరమింప చేశారు.ప్రతి ముస్లిం కుటుంబం సుఖ సంతోషాలతో ఈదుల్ ఫిత్ర్ రంజాన్ పండుగ ను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ నెంబర్ మొహమ్మద్ అల్లి. బాబు, భాష,షేర్ అల్లీ రఫీక్,రజ్జుమియా, షేర్ మియా, అమిన్, ఖాజామియా, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

క్రైమ్ THE మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

# డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని తక్షణమే రద్దు చేయాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు

## ప్రజల నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గౌరవించాలని డిమాండ్

క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి : ప్యారానగర్‌లో నిర్మాణంలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను తక్షణమే రద్దు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటూ, ప్రజల బాధలు పట్టించుకోకపోవడం సరికాదు" అని విమర్శించారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా సంగారెడ్డి కలెక్టరేట్ ఎదురుగా  సామూహిక నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ, "ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా డంపింగ్ యార్డ్‌ను ఏకపక్షంగా ఏర్పాటు చేయడం అన్యాయమైతే, ప్రజల నిరసనలను అణిచివేయాలని చూడటం మరింత తప్పు" అన్నారు. "గుమ్మడిదల ప్రాంతం వ్యవసాయానికి ప్రసిద్ధి. ఇక్కడ పండిన కూరగాయలు, పంటలు హైదరాబాద్‌కు సరఫరా అవుతాయి. అటువంటి ప్రదేశంలో చెత్త డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయడం పర్యావరణానికీ, ప్రజారోగ్యానికి ప్రమాదకరం. కాలుష్య సమస్య పెరిగితే ప్రజలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారు" అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు రోడ్లెక్కి




ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని, జిల్లా అధికారులు తక్షణమే నివేదిక సిద్ధం చేసి, డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. మల్లేశం, కె. రాజయ్య, అతిమేల మాణిక్, జి. సాయిలు, ఎం. నర్సింహులు, జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వర్, ప్రవీణ్‌కుమార్, యాదగిరి, కృష్ణ, వీరస్వామి, ఖయ్యాం, రమేష్ గౌడ్, నాగభూషణం, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్: ఒకరికి జైలు, ఇద్దరికి జరిమానా

**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి :** – మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు" అని గుమ్మడిదల ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ ముగ్గురిని గురువారం కోర్టులో హాజరుపర్చగా ఒకరికి 4 రోజుల జైలు శిక్ష, మిగిలిన ఇద్దరికి రూ. 2,500 జరిమానా విధించారు అని తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మద్యం సేవించి వాహనాలను నడపరాదని హెచ్చరించారు.

## బండ్లగూడలో వన్ డే వన్ థీమ్ కార్యక్రమం




గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కమీషనర్ శరత్‌చంద్ర పర్యటించారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణ ఆదేశాల మేరకు వన్ డే%-% వన్ థీమ్ కార్యక్రమంలో భాగంగా కమీషనర్ శరత్‌చంద్ర ఉదయం 13వ డివిజన్‌లోని ఇండస్ వ్యాలీ పార్క్ నిర్వహణ, 7వ డివిజన్‌లోని పిఅండ్‌టి కాలనీలో మార్కెట్ ఏరియా క్లీనింగ్, 16వ డివిజన్‌లోని లక్ష్మీనగర్ కాలనీలో మంచినీటి సరఫరా ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు రామంజులు, లక్ష్మీనారాయణ, వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## బాబుల్‌రెడ్డినగర్‌లో రోడ్డు వేయాలి



గండిపేట్(క్రైం మిర్రర్): గోతులమయంగా మారిన రోడ్ల కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సమస్య ఉన్న ప్రాంతంలో కాకుండా అధికారులు ఇతర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్‌లో మూడు నెలల క్రితం డ్రైనేజీ లైన్ కోసం రోడ్డును తవ్వారు. అనంతరం పైపులైన్ వేశారు. ఇళ్ల మధ్యలో రోడ్డును వేయడం మాత్రం మరిచారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్య ఉన్న ప్రాంతంలో కాకుండా కంపెనీ మధ్యలో రోడ్డు వేయడం ఎంత వరకు న్యాయమని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. బాబుల్‌రెడ్డినగర్ కమల్ సేత్ కంపెనీ బ్యాక్ సైడ్‌లో గోతులమయంగా రోడ్డు ఉండడంతో ఈ ప్రాంతంలో నడిచేందుకు సైతం వీలు లేకుండాపోతుంది. ఈ దారి గూండా ప్రయాణించాలంటే వాహనాదారులకు, పాదాచారులకు నరకయాతన కనిపిస్తుందని వాపోతున్నారు. ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లెదని వెల్లడిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన రోడ్డు వేయాలని కోరుతున్నారు.

# రాజీవ్ వికాస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నల్లగొప్పుల హరీష్‌గౌడ్ అన్నారు

**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ వికాస్ పథకం నిరుద్యోగులకు వరంగా మారుతుందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నల్లగొప్పుల హరీష్‌గౌడ్ అన్నారు. అర్హులైన వారంతా దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలకు ,పురుషులకు ఉపయోగకరంగా ఉండే అన్ని రకాల యూనిట్లకు ప్రభుత్వం ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించనున్నారు. ఈ వ్యాపారాల ద్వారా కుటుంబాలు ఆర్థికంగా బలంగా కావాలి అనేది ప్రభుత్వ ఉద్దేశన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, అర్హులైన ప్రతి ఒక్కరూ రాజీవ్ వికాస్ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దీనికి సంబంధించి ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాలను వీలైనంత తొందరగా యువతి యువకులు, మహిళలు స్థానిక రెవిన్యూ ఆఫీసులలో తీసుకోన్నారు.



ఈ పథకంలో భాగంగా మహిళలకు కుట్టు మిషన్లు, కిరాణం షాపు, బ్యాంగిల్స్ స్టోర్స్ ,బ్యూటీ పార్లర్లతో పాటు ఇతర వ్యాపారాలు పెట్టుకునే అవకాశాలు ఉన్నాయి. పురుషులకు కూడా ఫోటో స్టూడియో, వాటర్ ఫిల్టర్, బైక్ మెకానిక్ సంబంధించినవి ఇంకా ఇతరమైన కూడా చాలా ఉన్నాయన్నారు.అవి కూడా తెలుసుకొని మీరు ఏదైతే వృత్తి ఎంచుకుంటారో ?ఏ వ్యాపారాన్ని చేయాలనుకుంటున్నారో ? ఆ వ్యాపారం పెట్టుకొని.. మీ కుటుంబ అభివృద్ధి కోసం పాటుపడాలని ఆశిస్తున్నానన్నారు. ఈ అవకాశాన్ని తెలంగాణ ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనారిటీ, క్రిస్టియన్స్ వారికి కూడా అవకాశం ఉందని ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయడం జరిగిందన్నారు. మనకు ప్రభుత్వం ఇంత మంచి అవకాశం కల్పించినందుకు అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆశిస్తూ, దరఖాస్తు పెట్టుకొని, ప్రభుత్వం నుంచి వచ్చే అవకాశానందపుచ్చుకోవాలని తెలియజే స్తున్నాను.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ మణికొండ

గండిపేట్(క్రైం మిర్రర్): గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. గురువారం మణికొండ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీలలో పర్యటించారు. తారా కిచెన్‌కి విచ్చేసిన సందర్శకులు కామెంట్ ప్రకారం జీహెచ్ఎంసీ కంటే రెండు రెట్లు అధికంగా మణికొండ మున్సిపాలిటీలో ఇంటి ఆస్తిపన్ను చెల్లిస్తున్నప్పటి స్థానికంగా సరైన రోడ్లు, మంచినీటి సౌకర్యాలు లేవన్నారు. ట్రాఫిక్ సమస్యలతో సతమతమవుతున్నామని వాపోతున్నారు. ఇంటి పన్ను విషయంలో పెద్దల వద్ద నుంచి సేకరించిన అభిప్రాయం ప్రకారం 1 అక్టోబర్ 2024 నుంచి 26 జనవరి 2025 వరకు జరిగిన కౌన్సిల్ సమావేశాల్లో కానీ ఇతరాత్ర సంబంధిత విషయాలపై జరిగిన చర్చలలో కానీ ఆస్తిపన్ను పెంచుతున్న విషయం అసలు చర్చకు రాలేదన్నారు. మున్సిపల్ చట్ట ప్రకారం ఆస్తిపన్ను పెంచే నోటీసులు, ఇతరాత్ర ద్వారా ప్రజలకు తెలియపరుచవలసిన అవసరం ఉందన్నారు. ఎవరికి చెప్పా పెట్టకుండా కొంత మందికి పెంచి కొంతమందికి పెంచకపోడం ఏమిటన్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా వర్షాకాలంలో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి రోడ్ నెంబర్ 9లో ఉన్న ఇండ్లను వర్షపు నీరు ముంచెత్తుతోందని ఈ కాలనీకి పూర్తిస్థాయిడ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలన్నారు. 132 కేవీ ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ నుంచి అంజలి గార్డెన్స్ మీదుగా పుప్పాలగూడ మెయిన్ రోడ్డు వరకు టీం ఫోర్ బహుళ అంతస్తు సముదాయం వారు వేసిన డ్రైనేజీ లైన్ కారణంగా ఇప్పటికి నాలుగు సార్లు రోడ్డు పాడైందన్నారు. ఈ రోడ్డును కేవలం ప్యాచ్ వర్క్‌లతో



కాకుండా పూర్తిస్థాయిలో నిర్మించాలని, వర్షకాలంలో ఆ బహుళ సముదాయం నుంచి వచ్చే నీరుని రోడ్డుపైకి వదలకుండా చూడాలన్నారు. అధికారులు స్పందించి సాధ్యమైనంత త్వరగా ఉపశమనం కలిగించాలని కోరారు. ఈ పర్యటనలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, సంగం శ్రీకాంత్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, గోరుకంటి విఠల్, బండమీది మల్లేష్, దిలీప్, కిరణ్ యాలాల, రాజేంద్రప్రసాద్, భానుచందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, బాలాజీ, తిరుపతి, నారాయణరాజు, బంగారు బాబు, కార్తీక్ తదితరులున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులను మానుకోవాలి

సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.చంద్రమోహన్

గండిపేట్(క్రైం మిర్రర్): రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులను మానుకోవాలని సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.చంద్రమోహన్ అన్నారు. రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తా ఎన్ఐఆర్‌డి కమాన్ వద్ద సీపీఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి హజరైన ఆయన మాట్లాడుతూ రామోజీ ఫిల్మ్ సిటీలో ఇండ్ల స్థలాల కార్యక్రమంలో సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా నాయకులను పోల్కంపల్లి, రాయపోల్ చుటుట పక్కల ఉన్న గ్రామాల ప్రజలకు గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో సుమారు 700 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ ఇళ్ల పట్టాల పోజిషన్ చూపించాలని వాళ్లకి కేటాయించిన సర్వే నెంబర్‌ను రామోజీ రావు యాజమాన్యం అక్రమంగా కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసుకోని కబ్జా చేసుకుందన్నారు. పేద ప్రజలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను వారిక ఇవ్వాలని బుధవారం ప్రజలందరినీ ఏకం చేసి ఆ సర్వే నెంబర్ భూమిలోకి వెళ్లగా ప్రభుత్వంతో చేతులు కలిపి రామోజీరావు యాజమాన్యం అక్రమ అరెస్టు చేసిందన్నారు. తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేయమని కార్మికులు కనీస వేతనాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇతర ఆరు గ్యారెంటీలలో అన్ని అమలు చేయమంటే పార్టీ నాయకులను అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. దీనిని సీపీఎం తీవ్రంగా ఖండిస్తుదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్, మండల కమిటీ సభ్యులు బచ్చలకూర స్వామి, ఎన్.జంగయ్య, పార్టీ నాయకులు సాయికిరణ్, చింటూ, జాంగీర్, నర్సింహ్మా, వెంకటయ్య, యాదగిరి, చారి, సలీం తదితరులు పాల్గొన్నారు.



## హిందూ ధర్మంపై ఎవరి హయాంలో దాడులు

### కాశీనాయన ఆలయాన్నిఇ కూల్చేస్తే చర్యలేవి.. ఎక్స్ వేదికగా జగన్ తీవ్ర స్పందన

**అమరావతి,క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆలయాల కూల్చివేతలు, హిందూధర్మంపై కొనసాగుతున్న దాడులపై మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్రంగా స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. దేవుడు అంటే భక్తి, భయం ఉన్నది ఎవరికి? ఎవరి హయాంలో ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది? ఎవరి హయాంలో హైందవ ధర్మాన్ని పరిరక్షించారు? కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రసిద్ధ కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు, రాష్ట్రంలో ఆలయాలపైన, హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులకు ప్రత్యక్ష సాక్ష్యాలు కావా? అని జగన్ ప్రశ్నించారు. ఇక, అటవీ ప్రాంతంలో ఉన్న కాశినాయన క్షేత్రంలో నిర్మాణాల నిలిపివేతతో పాటు- వాటి తొలగింపుపై 2023 ఆగస్టు 7న కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇచ్చింది అని మాజీ సీఎం జగన్ తెలిపారు. కానీ, ఆ క్షేత్ర పరిరక్షణకు మా ప్రభుత్వం నడుంబిగించిన మాట వాస్తవం కాదా?.. ఈ అంశంపై అప్పటి కేంద్ర మంత్రికి నేనే స్వయంగా లేఖరాసి కాశినాయన క్షేత్ర పరిధిలో ఉన్న 12.98 హెక్టార్ల భూమిని అటవీశాఖ నుంచి మినహాయించాలని కోరాను.. మా ఐదేళ్ల పాలనలో కాశినాయన క్షేత్రానికి వ్యతిరేకంగా ఎవ్వరూ ఒక్క చర్య కూడా తీసుకోలేదు.. ఆలయాల పట్ల, ఆధ్యాత్మిక కేంద్రాల పరిరక్షణ పట్ల మాకున్న చిత్తశుద్ధికి నిదర్శనం ఇది అని జగన్ తెలిపారు. మరోవైపు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల నుంచే ఇదే కాశినాయన క్షేత్రంలో ఏం జరిగిందో రాష్ట్రం అంతా చూస్తోంది అని వైఎస్ జగన్ ఆరోపించారు. ఒక ప్రసిద్ధ క్షేత్రంపై బుల్డోజర్లు నడిపి కిరాతకంగా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, కలెక్టర్ ఆదేశాలతో, ఆర్డీఓ పర్యవేక్షణలో కూల్చివేస్తూ వచ్చారు. అయితే, డిప్యూటీ- సీఎం పర్యవేక్షణలో ఉన్న పర్యావరణ, అటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇచ్చిన కూల్చివేత ఉత్తర్వులతో హిందూ ధర్మంపైన, ఆధ్యాత్మిక క్షేత్రాలపైన దాడి చేశారని మండిపడ్డారు. ఇక, ఈ కూటమి ప్రభుత్వం వచ్చాకే వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టను దిగజారుస్తూ

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

### 25వేల కిలోమీటర్ల మేర ఫోర్‌లైన్ రోడ్ల విస్తరణ

**న్యూఢిల్లీ,క్రైమ్ మిర్రర్):** దేశంలో ఏటా 4.8లక్షల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని కేంద్ర మంత్రి గడ్కరీ ఇటీవల వెల్లడించారు. వీటిలో 18 నుంచి 45 ఏళ్ల వయసు కలిగిన 1.88లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. ఈ ప్రమాదాల కారణంగా దేశ జీడీపీ ఏటా 3శాతం నష్టపోతోందన్నారు. 2030 నాటికి ఈ ప్రమాదాల సంఖ్యను సగానికి తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ క్రమంలో దేశంలో 25 వేల కిలోమీటర్ల మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మారుస్తామని మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. రూ.10 లక్షల కోట్ల వ్యయంతో ఈ పనులు చేపడతామని, తద్వారా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పడతాయన్నారు. లోక్‌సభలో మాట్లాడుతూ.. రూ.6లక్షల కోట్లతో 16వేల కి.మీ జాతీయ రహదారులను ఆరు లైన్లుగా మార్చుతామన్నారు. రూ.10లక్షల కోట్లతో 25వేల కి.మీ మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. వీటికి సంబంధించి డీపీఆర్‌లు సిద్ధమవుతున్నాయి. రెండేళ్లలో పనులు పూర్తవుతాయని భావిస్తున్నాం అని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నామని, అవి పూర్తైన తర్వాత రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు.

## చంద్రబాబుకు పాదాభివందనం చేసిన జయమంగళ

**పోలవరం,క్రైమ్ మిర్రర్):** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పోలవరం పర్యటనలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.. సీఎం గురువారం మధ్యాహ్నం 12 గంటలకు పోలవరం చేరుకున్నారు. గంట ఆలస్యంగా వచ్చినా.. ఆయన దాదాపు నాలుగు గంటల పాటు పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద చంద్రబాబుకు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అయితే, ఇటీవల వైసీపీ నుంచి జనసేనలో చేరిన మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, టీడీపీ చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్‌లు సీఎం చంద్రబాబుకు పాదాభివందనం చేశారు. తన కాళ్లకు నమస్కరించిన జయమంగళ వెంకటరమణను ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నారు సీఎం చంద్రబాబు.. 1999లో టీడీపీ నుంచి పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు జయమంగళ.. 2009 ఎన్నికల్లో కైకలూరు నుంచి పోటీ- చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.. 2019లో పోటీ- చేసి ఓడిపోయారు. అయితే, 2023 ఫిబ్రవరిలో వైసీపీలో చేరి.. ఆ తర్వాత ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు.. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 నవంబర్ 23న వైసీపీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన ఆయన.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు.

## ఢిల్లీ లిక్కర్ కన్నా ఎపి లిక్కర్ అతిపెద్దది

### ఎక్సైజ్ జ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కీలక వ్యాఖ్యలు



**అమరావతి,క్రైమ్ మిర్రర్):** లిక్కర్ స్కాంపై ఎక్సైజ్ జ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కీలక వ్యాఖ్యలు చేశారు.. ఏపీలో వైసీపీ హయాంలో ఐదేళ్లపాటు లిక్కర్ స్కామ్ జరిగిందన్న ఆయన.. ఇది జగమెరిగిన సత్యం.. ఢిల్లీ లిక్కర్ స్కామ్.. ఏపీ లిక్కర్ స్కామ్ ముందు పీనట్స్ అంత ఉందని పేర్కొన్నారు.. లిక్కర్ స్కామ్ అతి పెద్ద స్కామ్ అని మొదటినుంచి మేం చెబుతున్నాం.. వైసీపీ నుంచి బయటకు వచ్చి మా పార్టీ నుంచి గెలిచిన ఎంపీ లావు పార్లమెంట్ లో చెప్పారు.. ఇదే విషయంపై కేంద్ర హోంమంత్రికి వినతి పత్రం కూడా ఇచ్చారని తెలిపారు.. విజయసాయి రెడ్డి కూడా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి లిక్కర్ స్కామ్ లో వైఎస్ జగన్ ఏజెంట్ గా ఉన్నాడని చెప్పారన్న ఆయన.. వాళ్ల నాయకులే ఇదంతా చెబుతున్నారు.. లిక్కర్ లో ప్రతి దశలో స్కామ్ జరిగిందని ఆరోపించారు..రాష్ట్రం ఈ స్కామ్ వల్ల వేల కోట్ల ఆదాయం కోల్పోయిందన్నారు మంత్రి కొల్లు.. దీనివల్ల పక్క రాష్ట్రాలు బాగుపడ్డాయన్న ఆయన.. 99 వేల కోట్లు- నగదు లావాదేవీలు జరిగాయి.. లిక్కర్ స్కామ్ పై సీఐడీ, సిట్ విచారణ జరుగుతోందన్నారు.. మరోవైపు, బియ్యం కేసు ఇంకా విచారణ దశలో ఉందని పేర్ని నాని గుర్తు పెట్టు-కోవాలని సూచించారు.. ముందస్తు బెయిల్ వచ్చిందని ఏది పడితే అది వాగితే పేర్ని నానికి బాగోదని వార్నింగ్ ఇచ్చారు.. నాసిరకం బ్రాండ్స్ వల్ల అనేక మంది చనిపోయారు.. సరైన సమయంలో అందరూ అరెస్ట్ అవ్వక తప్పదని పేర్కొన్నారు మంత్రి కొల్లు రవీంద్ర.. కాగా, ఏపీ లిక్కర్ స్కామ్‌పై పార్లమెంట్‌లో ప్రస్తావించిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు.. తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి కూడా లిక్కర్ స్కామ్‌పై చర్చించిన విషయం విదితమే..

# 2027 నాటికి పోలవరం పూర్తి

(మొదటి పేజీ తరువాయి)



**ఏలూరు,క్రైమ్ మిర్రర్):** ఏపీకి జీవనాడి పోలవరం అని, ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిఎం చంద్రబాబు అన్నారు.. ఏలూరు జిల్లా పోలవరంలో పర్యటించిన ఆయన నిర్వాసితులతో సమావేశం అయ్యారు. పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు విడిచి పెట్టకముందే నిర్వాసితులందరికీ పునరావాసం పూర్తి చేస్తాం.. తర్వాతనే ప్రాజెక్టును ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన సీఎం నిర్వాసితులతో సమావేశమయ్యారు.. ఈ సందర్భంగా పలువురు నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక 4,311 కోట్ల పరిహారం చెల్లించామన్నారు. 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీ గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదని... కనీసం మీ సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లలో 829 కోట్లు- జమ చేశామని తెలిపారు.. 2019లో తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేదని.. ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగిపోయాందని తెలిపారు.. 400 కోట్లతో డయాఫ్రం వాల్ కడితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ .990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నాం అని వెల్లడించారు. 2027 నాటికి పునరావాసాలు పూర్తి చేస్తామని.. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తాం అన్నారు సీఎం చంద్రబాబు.. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారు... విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.. పునరావాసం కల్పించిన తర్వాత మీ ఆదాయ మార్గాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.. వందేళ్లలో రెండువేల టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్ళింది.. 1940లో ప్రాజెక్టు కట్టాలని నిర్ణయించారు.. అది సాధ్యం కాక ధవళేశ్వరం కట్టారు.. 2004లో పనులు ప్రారంభం అయిన లిటిగేషన్ లో పడింది.. విభజన చట్టంలో పోలవరం అంశం ఉండటంతో నిర్మాణం సాధ్యం అవుతుందని నమ్మకం వచ్చింది.. కేంద్రం అపుడు ఇప్పుడు చాలా సాయం అందించింది.. 2019నాటికి 73శాతం పనులు పూర్తి చేశాం.. గిన్నీస్ రికార్డు స్థాయిలో కాంక్రీట్ పనులు చేశాం.. 22 సార్లు నేరుగా, 88 సార్లు వర్చువల్ గా ప్రాజెక్టు రివ్యూలు చేశాం.. కానీ, ఇపుడు ప్రాజెక్టు చూస్తుంటే బాధగా ఉంటుంది.. ఎలా ఉండాల్సిన ప్రాజెక్టు ఎలా తయారు చేశారు.. తెలియని తనం, అహంభావంతో ప్రాజెక్టు సర్వ నాశనం చేశారని ఫైర్ అయ్యారు.. ఇకపోతే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను నిర్దేశిరచిన సమయంలో పూర్తిచేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టేందుకు వెనుకాడబోమని ముఖ్యమంత్రి హెచ్చరించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షించారు సీఎం.. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ను 2027 పుష్కరాలకు ముందుగానే పనులు పూర్తిచేసి జాతికి అంకితం ఇచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకోవాలన్నారు. ఇందుకుగాను కాంట్రాక్టర్లు వారికి కేటాయించిన పనులను నిర్దేశిరచిన సమయానికంటే ముందుగానే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి నెలాఖరుకు కాంట్రాక్టర్లకు నిర్దేశించిన పనులలో కొంతమంది కాంట్రాక్టర్లు వెనుకబడి ఉండడం, కొందరు సమావేశానికి హాజరు కాకపోవడంపై ముఖ్యమంతి స్పందిస్తూ.. పోలవరం ప్రాజెక్ట్ జాతీయ ప్రాజెక్ట్ అని దీని దృష్ట్యా పనులు పూర్తి చేయడంలో కాంట్రాక్టర్లు అలసత్వం వహించవద్దని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు దశలవారీగా లక్ష్యాలను నిర్దేశిస్తున్నట్లు- ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. డయాఫ్రమ్ నిర్మాణాన్ని 2025 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని, రైట్ మెయిన్ కెనాల్ కనెక్టవిటీలను జులై, 2026 నాటికి పూర్తిచేయాలన్నారు. అర్హులైన ప్రతీ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాపికొండల నుండి ధవళేశ్వరం వరకు పర్యాటకంగా హోటల్స్ ఏర్పాటు- చేయడం, పోలవరం ప్రాజెక్ట్ వద్ద ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు-, పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్ అత్యవసర పనులు నిమిత్తం 400 కోట్ల రూపాయలు, భూసేకరణ, పునరావాస కార్యక్రమాలకు అత్యవసరంగా 486 కోట్ల రూపాయలు మొత్తం 886 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని ఇంజనీరింగ్ అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు.

## అనపర్తిలో వైసీపీకి బిగ్ షాక్

### బిజెపిలో చేరిన బిక్కవోలు ఎంపిటిసిలు

**కాకినాడ,క్రైమ్ మిర్రర్):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతూనే ఉన్నాయి.. ఇప్పటికే ఎంపీలు మొదలుకొని.. ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు.. మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలు, కిందిస్థాయి ప్రజాప్రతినిధులు ఇలా ఎంతో మంది.. పార్టీకి గుడ్‌బై చెప్పి.. కూటమి పార్టీల్లో చేరుతున్నారు.. తాజాగా, తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది.. బిక్కవోలులో పలువురు వైసీపీ ఎంపీటీసీలు పార్టీకి రాజీనామా చేసి.. భారతీయ జనతా పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా వారికి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపీపీ ఎన్నికల్లో తొస్సిపూడి ఎంపీటీ-సీ సభ్యురాలు తేతలి సుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, రిటర్నింగ్ అధికారి ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.. టీ-డీపీ నేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి.. నూతన ఎంపీపీ సుమకు శుభాకాంక్షలు తెలిపారు. దీంతో, రాష్ట్రంలో తొలి బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ ఎన్నికయ్యారు. గతంలో వైసీపీ ఎంపీపీ రాజీనామా చేయగా ఆ పదవికి నేడు ఎన్నికలు జరిగిన విషయం విదితమే.. అయితే, అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు ఎంపీపీ స్థానం కోసం.. వైఎస్ఆర్సీపీకి చెందిన పదిమంది ఎంపీటీ-సీలను ప్రలోభాలకు గురిచేసి పార్టీలో చేర్చుకున్నట్టు- బీజేపీ నేతలపై విమర్శలు వినిపిస్తున్నాయి.. కో ఆప్షన్ సభ్యులు ఓట్లతో కలిపి బిక్కవోలు ఎంపీపీ పదవిని బీజేపీ దక్కించుకుంది.. రాష్ట్రంలో బీజేపీ తరపున ఎన్ని-కై-న మొట్టమొదటి ఎంపీపీ స్థానం ఇదే.. తొస్సిపూడికి చెందిన సుమా సూర్య చంద్రారెడ్డి ఎంపీపీగా ఎన్నికయ్యారు.. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కనుసన్నల్లో ఈ వ్యవహారం మొత్తం కొనసాగినట్టు- చెబుతున్నారు.. ఎన్నికకు కొద్దిసేపటి ముందే బీజేపీలో చేరి కండువాలు మార్చుకున్నారు ఎంపీటీ-సీలు..



## బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు


### తాత్కాలిక అధ్యక్షుడు యూనస్‌కు మోడీ లేఖ

**న్యూఢిల్లీ,క్రైమ్ మిర్రర్):** బంగ్లాదేశ్ 53వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అవిచ్ఛిన్న స్ఫూర్తిని భారతదేశం-బంగ్లాదేశ్ సంబంధాలకు పునాదిగా అభివర్ణించారు. ఆ దేశ స్థాపనలో భారతదేశం పాత్రను బంగ్లాదేశ్‌కు గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో షేక్ ముజిబురాహ్మాన్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో లేఖలో విముక్తి యుద్ధం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. షేక్ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస చర్చనీయాంశంగా మారింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక నివేదికల ప్రకారం, ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీ-లుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు జరిగాయంటేనే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే చిరకాల మిత్రులైన భారత్, బంగ్లాల మధ్య దూరం పెరుగుతూ వస్తోంది.

## మళ్లీ తిరుమల ఆలయంపై వెళ్లిన విమానం

### ఆగప్రాం వ్యక్తంచేసిన పండితులు, భక్తులు

### ఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్



**అమరావతి, క్రైమ్ మిర్రర్):** తిరుమలలో శ్రీవారి ఆలయం నుంచి విమానం మళ్లీ ప్రయాణించింది. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఆలయంపై నుంచి దూసుకెళ్లింది. ఆలయంపై నుంచి విమానాలు వెళ్లడం ఆగమశాస్త్రానికి విరుద్ధం. ఈ వ్యవహారంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే నో ఫ్లయింగ్ జోన్‌గా తిరుమలను ప్రకటించాలని అనేక సార్లు కేంద్ర పౌర విమానయాన శాఖను తిరుమల తిరుపతి దేవస్థానం కోరింది. అయినా, తమ విజ్ఞని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడింది. ఇటీవల శాఖ ప్రస్తుత మంత్రి, ఏపీ నేత రామ్మోహన్ నాయకుడు సైతం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు లేఖ రాశారు. ఇటీవల తరుచుగా విమానాలు శ్రీవారి ఆలయంపై నుంచి వెళ్తున్నాయి. అయితే, గతంలో పోలిస్తే ఇవాళ గోపురానికి సమీపంపైనే విమానం వెళ్లింది. ఈ చర్యపై భక్తులు మండిపడుతున్నారు.

## స్వియాటెక్‌కు షాక్.. అన్‌సీడెడ్ అలెగ్జాండ్ర సంచలనం



మియామి: టెన్నిస్ ఉమెన్స్ సింగిల్స్ టాప్‌సీడ్ ఇగా స్వియాటెక్ (పోలండ్)కు మియామి ఓపెన్‌లో అనూహ్య షాక్ తగిలింది. ఐదుసార్లు గ్రాండ్‌స్లామ్ చాంపియన్ అయిన రెండో సీడ్ స్వియాటెక్‌కు టోర్నీ మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో 2-6, 5-7తో అలెగ్జాండ్ర ఈల షాకిచ్చింది. 19 ఏండ్ల ఈ అన్‌సీడెడ్ ఫిలిప్పీన్స్ సంచలనం.. స్పెయిన్‌లోని రఫెల్ నాదల్ అకాడమీలో శిక్షణ పొందుతుండటం గమనార్హం. వైల్డ్ కార్డ్ ఎంట్రీ ద్వారా ఈ టోర్నీలోకి అడుగుపెట్టిన అలెగ్జాండ్ర.. స్వియాటెక్‌ను ఓడించి సెమీస్‌కు చేరుకుంది. ఇదే టోర్నీలో ఆమె ఒస్టపెంకొ, మాడిసన్ కీస్‌నూ చిత్తు చేయడం విశేషం. తద్వారా ఫిలిప్పీన్స్ నుంచి టెన్నిస్ ఆడుతూ గ్రాండ్‌స్లామ్ చాంపియన్‌ను ఓడించిన తొలి క్రీడాకారిణిగా ఆమె రికార్డులకెక్కింది. సెమీస్‌లో అలెగ్జాండ్రా.. జెస్సికా పెగులా (అమెరికా)తో తలపడనుంది. ఇదే టోర్నీ పురుషుల డబుల్స్‌లో ఆడిన భారత ఆటగాడు యుకీ బాంబ్రీ పోరాటం క్వార్టర్స్‌లోనే ముగిసింది. క్వార్టర్స్‌లో బాంబ్రీ-బోర్గ్స్ (పోర్చుగల్) ద్వయం.. 6-7 (1/7), 6-3, 2-10తో లాయిడ్ గ్లాస్‌పుల్-జులియన్ (యూకే) చేతిలో ఓడింది.

# రైజర్స్‌కు ఝలక్..

## లక్నో చేతిలో సన్‌రైజర్స్ ఓటమి..శార్దుల్, పూరన్ విజృంభణ

**ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఝలక్! సొంతగడ్డపై తమకు తిరుగులేదనుకున్న రైజర్స్‌కు లక్నో సూపర్‌జెయింట్స్ షాక్ ఇచ్చింది. తొలి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తుచేసిన హైదరాబాద్..లక్నో చేతిలో ఓటమిపాలైంది. శార్దుల్ ఠాకూర్ ధాటికి 190 పరుగులకు పరిమితమైన హైదరాబాద్..లక్నోను నిలువరించలేకపోయింది. నికోలస్ పూరన్, మిచెల్ మార్ష్ అర్ధసెంచరీలతో లక్నో తొలి విజయాన్ని ఖాతాలో వేసుకుంది.**





హైదరాబాద్: సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు చుక్కెదురైంది. గురువారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 5 వికెట్ల తేడాతో లక్నో చేతిలో ఓడింది. తొలుత శార్దుల్ ఠాకూర్(4-34) ధాటికి రైజర్స్ 20 ఓవర్లలో 190-9 స్కోరు చేసింది. హెడ్(47), అనికేత్(36), నితీశ్‌కుమార్(32) రాణించారు. లక్ష్యఛేదనలో లక్నో 16.1 ఓవర్లలో 193-5 స్కోరు చేసింది. నికోలస్ పూరన్(26 బంతుల్లో 70, 6ఫోర్లు, 6సిక్స్‌లు), మార్ష్(31 బంతు ల్లో 52, 7ఫోర్లు, 2సిక్స్‌లు) అర్ధసెంచరీలతో జట్టును గెలిపించారు. కమిన్స్(2-29) రెండు వికెట్లు తీశాడు. శార్దుల్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**పూరన్ వీరవిహారం:** లక్ష్యఛేదనలో లక్నోకు మెరుగైన శుభారంభం దక్కలేదు. షమీ రెండో ఓవర్‌లోనే మార్క్మ్(1).. కమిన్స్ క్యాచ్‌తో ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన పూరన్.. మార్ష్‌కు జతకలవడంతో అగ్నికి వాయువు తోడైనట్టైంది. వీరిద్దరూ రైజర్స్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొంటూ పరుగులు కొల్లగొట్టారు. ముఖ్యంగా సూపర్ ఫామ్‌లో ఉన్న పూరన్ అయితే పూనకమొచ్చినట్టు ఊగిపోయాడు. సిమర్‌జీత్ 3వ ఓవర్‌లో ఓ ఫోర్, రెండు సిక్స్‌లతో 17 పరుగులు పిండుకున్నాడు. మరో ఎండ్‌లో మిచెల్ కూడా సిక్స్‌లు బాదడంతో లక్నో లక్ష్యం వైపు సాఫీగా సాగింది. అభిషేక్‌ను లక్ష్యంగా చేసుకున్న మార్ష్ ఒక ఫోర్ కొడితే పూరన్ రెండు సిక్స్‌లు ఖాతాలో వేసుకున్నాడు. దీంతో పవర్‌ప్లే ముగిసేసరికి లక్నో వికెట్ నష్టానికి 77 పరుగులు చేసింది. సిక్స్‌తో 18 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్న పూరన్.. అదే ఊపులో సిక్స్, ఫోర్ దంచాడు. ఇన్నింగ్స్ టాప్‌గేర్‌లో దూసుకెళుతున్న సమయంలో బౌలింగ్‌కు వచ్చిన కమిన్స్.. పూరన్‌ను ఎల్బీ చేసి రెండో వికెట్‌కు 116 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ వేశాడు. తన తర్వాతి ఓవర్లో కమిన్స్.. మార్ష్‌నూ పెవిలియన్‌కు పంపాడు. కానీ అప్పటికే లక్నో విజయం దాదాపు ఖాయమైంది. బదోని (6), పంత్ (15) వెనుదిరిగినా గత సీజన్ దాకా హైదరాబాద్‌కు ఆడిన అబ్దుల్ సమద్ (8 బంతుల్లో 22 నాటౌట్, 2 ఫోర్లు, 2 సిక్సర్లు), డేవిడ్ మిల్లర్ ( 13 నాటౌట్) అండతో లక్నోను విజయతీరాలకు చేర్చాడు.

**సంక్షిప్త స్కోర్లు**
**హైదరాబాద్:** 20 ఓవర్లలో 190-9(హెడ్ 47, అనికేత్ 36, శార్దుల్ 4-34, ప్రిన్స్ యాదవ్ 1-29), **లక్నో:** 16.1 ఓవర్లలో 193/5 (పూరన్ 70, మార్ష్ 52, కమిన్స్ 2/29, హర్షల్ 1/28)

**రాణించిన హెడ్, అనికేత్:** తొలుత టాస్ గెలిచిన లక్నో కెప్టెన్ రిషబ్ పంత్.. హైదరాబాద్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. ఆతిథ్య జట్టు ఫామ్ చూస్తే ఎవరూ చేయని సాహసం పంత్ చేశాడని అంతా భావించారు. కానీ తమ బౌలర్లపై నమ్మకం పెట్టుకున్న పంత్.. హైదరాబాద్‌ను ఆదిలోనే దెబ్బతీయడంలో సఫలమయ్యాడు. మొదటి నుంచే బౌలర్లపై తనదైన శైలిలో నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడే అభిషేక్‌శర్మ(6)ను శార్దుల్ తొలి వికెట్‌గా సాగనంపాడు. ఆ మరుసటి బంతికే గత మ్యాచ్‌లో సెంచరీ చేసిన ఇషాన్ కిషన్(0) గోల్డెన్ డకౌట్‌గా నిష్క్రమించాడు. దీంతో ఎస్‌ఆర్‌హెచ్ 15 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ఈ దశలో హెడ్, నితీశ్‌కుమార్ జట్టును ఆదుకున్నారు.

అవేశ్‌ఖాన్ వేసిన ఇన్నింగ్స్ 4వ ఓవర్‌లో హెడ్ రెండు భారీ సిక్స్‌లకు తోడు ఫోర్‌తో గేర్ మార్చాడు. రెండుసార్లు ఔట్ అయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న హెడ్‌ను ప్రిన్స్ యాదవ్ 8వ ఓవర్లో క్లీన్‌బౌల్డ్ చేయడంతో 61 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఇక్కణ్నుంచి ఇన్నింగ్స్ ఒకింత మందగించింది. ప్రిన్స్ 12వ ఓవర్ చివరి బంతికి షాట్ ఆడిన నితీశ్ బంతి బౌలర్ చేతికి తగిలి వికెట్లను గిరాటేయడడంతో క్లాసెన్(26) వెనుదిరుగాల్సి వచ్చింది. మరోమారు బౌలింగ్ వచ్చిన బిష్ణోయ్..నితీశ్‌ను క్లీన్‌బౌల్డ్ చేయడంతో రైజర్స్ ఫ్యాన్స్ ఉసూరుమన్నారు. ఓవైపు వికెట్లు పడుతున్నా..అనికేత్‌వర్మ రెండు భారీ సిక్స్‌లతో ఇన్నింగ్స్ ఊపు తీసుకొచ్చాడు. ఇదే దూకుడుతో దిగ్వేశ్‌ను రెండు సిక్స్‌లు అరుసుకున్న అనికేత్..మిల్లర్ చేతికి చిక్కాడు. అభినవ్ మనోహర్ (2) మరోమారు నిరాశపర్చగా, ఆఖర్లో కెప్టెన్ కమిన్స్(18) హ్యాట్రిక్ సిక్స్‌లతో చెలరేగగా రైజర్స్ స్కోరుకు కీలక పరుగులు జతకలిశాయి. హర్షల్(12), సిమర్‌జిత్‌సింగ్(3) నాటౌట్‌గా నిలిచారు.



## రీతికాకు రజతం..

### కాంస్యాలు గెలిచిన ముస్కాన్, మాన్సీ

అమ్మాన్ (జోర్డాన్): ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్‌లో మహిళా రెజ్లర్లు దుమ్మురేపారు. గురువారం ఇక్కడ జరిగిన మహిళల 76 కిలోల విభాగంలో యువ రెజ్లర్ రీతికా హుడా రజతం దక్కించుకోగా 59 కిలోల కేటగిరీలో ముస్కాన్, 68 కిలోల విభాగంలో మాన్సి కాంస్యాలు నెగ్గి భారత్‌కు ఒకే రోజు మూడు పతకాలు అందించారు. 22 ఏండ్ల రీతికా.. సెమీస్‌లో 10-0తో జపాన్ రెజ్లర్ నొడొక యమమొటొను మట్టి కరిపించి పసిడి పోరుకు అర్హత సాధించింది. హోరాహోరిగా జరిగిన ఫైనల్ పోరులో రీతికా.. 6-7తో కిర్గిస్థాన్ రెజ్లర్ ఐపెరి మెడెట్ చేతిలో ఓటమిపాలై రజతంతో సరిపెట్టుకుంది. ఇక ముస్కాన్.. ఆరంభ బౌట్‌లో అరియన్ (ఫిలిప్పీన్స్)ను ఓడించి క్వార్టర్స్ చేరింది. క్వార్టర్స్‌లో ఆమె.. జపాన్ రెజ్లర్ సకురా ఒనిషి చేతిలో ఓడినా రెపిచేజ్ ద్వారా కాంస్య పోరుకు దూసుకెళ్లింది. కీలక పోరులో ముస్కాన్.. 4-0తో అల్టిజిన్ (మంగోలియా)ను ఓడించి కాంస్యం సాధించింది. కాంస్య పోరులో మాన్సి.. 12-2తో ఇరినా కజ్యులినా (కజకిస్థాన్)పై టెక్నికల్ సుపిరియారిటీతో గెలిచి పతకం సొంతం చేసుకుంది.

## పోరాడి ఓడిన యూకీ జోడీ

### భారత డబుల్స్ నంబర్‌వన్‌గా ఖరారు



ఫ్లోరిడా: కెరీర్‌లో ఆడిన రెండో ఏటీపీ మాస్టర్స్ సిరీస్%-%1000 టెన్నిస్ టోర్నీలోనూ భారత అగ్రశ్రేణి ఆటగాడు యూకీ బాంబ్రీ ఆకట్టుకున్నాడు. రెండు వారాల క్రితం ఇండియన్ వెల్స్ మాస్టర్స్ సిరీస్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్ చేరిన యూకీ... అదే జోరును కొనసాగిస్తూ మయామి ఓపెన్ మాస్టర్స్ సిరీస్ టోర్నీలోనూ క్వార్టర్ ఫైనల్ వరకు వచ్చాడు. అయితే క్వార్టర్ ఫైనల్ అడ్డంకిని అతను అధిగమించలేకపోయాడు. గురువారం జరిగిన పురుషుల డబుల్స్ విభాగం క్వార్టర్ ఫైనల్లో యూకీ బాంబ్రీ (భారత్)%-%నూనో బోర్జెస్ (పోర్చుగల్) ద్వయం 6%-7 (1/7), 6-3, 8-%10తో 'సూపర్ టైబ్రేక్'లో ఆరో సీడ్ లాయిడ్ గ్లాస్‌పూల్%-%జూలియన్ క్యాష్ (బ్రిటన్) జోడీ చేతిలో పోరాడి ఓడిపోయింది. 90 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో యూకీ%-%బోర్జెస్ నాలుగు ఏస్‌లు సంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేశారు. తమ సర్వీస్‌ను ఒక్కసారి కూడా కోల్పోకుండా రెండో సెట్‌లో ప్రత్యర్థి జంట సర్వీస్‌ను ఒక్కసారి బ్రేక్ చేశారు.

GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.